
# డ్రైవింగ్ చేస్తూ కరాటేలో బ్లాక్ బెల్టర్ గా శిక్షణ



తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 09 జనవరి 2025 | పేజీలు-21

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



**స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్**




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి08:**

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ది శాఖ మంత్రి సీతక్క,దేవాదాయ,అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్,ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ,ఇంధన,గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు.ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున - మిగతా2లో

# పాఠశాలల్లో రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



# కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

**సంక్రాంతి తర్వాత బీజాపూర్ హైవే రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం**

**ముడిమ్యాల- మేడిపల్లి రోడ్డుకు రూ. 24 కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రుల శంకుస్థాపన**

**వికారాబాద్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 150 కోట్లు మంజూరు**

**చేవెళ్ల రాజకీయంగా చైతన్యవంతమైన నియోజకవర్గం**

**గత ప్రభుత్వం పదేళ్ళలో చేసింది ఏమిలేదు, రూపాయి పని చేసి వంద రూపాయల ప్రచారం.**

**బిఅర్ఎస్ హయంలో కొండలు, గుట్టలు,రోడ్లకు, రియల్ ఎస్టేట్ వెంచర్ లకు రైతుబంధు ఇచ్చి రూ.25వేల 672 కోట్లు దోచి పెట్టారని మంత్రి ఫైర్**



**చేవెళ్ల జనవరి 8(ప్రజా జ్యోతి):**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ హయం లోని అభివృద్ధి చెందిందని పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చేసిందేమీ లేదని రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనం గోదాం లను ప్రారంభించారు. అనంతరం చేవెళ్ల మండలం ముడిమ్యాల్ నుండి మేడిపల్లి వరకు - మిగతా2లో

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రేడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది … భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు.

హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి. వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పిఎం కుసుం పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టి జి రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని… దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 36 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా 150 ఎకరాలను గుర్తించి ఈ నెల 20 లోపు నివేదికలు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ట్రైని కలెక్టర్ గారిమా నరుల ఆర్. డి.ఓ.రాంచందర్ డి. ఆర్. డి. ఎ. మొఘులాప్ప సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

రూ. 24 కోట్లతో అభివృద్ధి చేసే రోడ్డుకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి గడ్డం రంజిత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ముడిమ్యాల గేట్ వద్ద ఏర్పాటుచేసిన సభలో స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ… కోమటిరెడ్డి వెంకటరెడ్డి భోళా శంకరుడని ఏమి అడిగినా కాదనకుండా ఇస్తాడన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 150 కోట్లు మంజూరు చేశారన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సుపరిచితులని చెప్పారు. వికారాబాద్ నియోజకవర్గం నుండి వెళ్ళుతున్న నాలుగు రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా గుర్తించి పదివేల కోట్లతో అభివృద్ధి చేయాలని కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ళ పాలనలో రంగారెడ్డి జిల్లాలో రోడ్ల అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే రోడ్లకు నిధులు వస్తున్నాయన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ..చేవెళ్ల రాజకీయంగా చైతన్యవంతమైన నియోజకవర్గమని స్వర్గీయ కొండా వెంకట రంగారెడ్డి, ఇంద్రారెడ్డి వంటి రాజకీయ ఉద్దండులు ప్రాతినిధ్యం వహించిన ప్రాంతమని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖరరెడ్డి ఏ పని ప్రారంభించినా చేవెళ్ల సెంటిమెంట్ గా ఇక్కడి నుండి ప్రారంభించేవారని చెప్పుకోచ్చారు. నాడు వైయస్ హయంలో నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డుతోనే రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధికి పరుగులు మొదలయ్యాయని చెప్పారు. శంషాబాద్ విమానాశ్రయం నిర్మాణంతో ఈ ప్రాంతంలోని భూములకు మంచి ధరలు వచ్చాయని రియల్ ఎస్టేట్ పెరిగిందని ఈ ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. గత ప్రభుత్వం పదేళ్ళలో చేసింది ఏమి లేదని రూపాయి పని చేసి వంద రూపాయల ప్రచారం చేసుకొని అంతా డొల్లనే అన్ని అప్పులే చేశారన్నారు. చేసిన తప్పులు బయటపడితే సిగ్గుపడాల్సింది పోయి దభాయిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ సమర్ధవంతంగా పనిచేస్తున్నరన్నారని చెప్పారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ పది లక్షలకు పెంపు అమలవుతున్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలో వ్యవసాయ రంగానికే రూ. 54 వేల కోట్ల నిధులను ఖర్చు చేసిందని తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని విదంగా 25 లక్షల మంది రైతులకు రూ. 21వేల కోట్ల రుణాలు మాఫీ చేసిందన్నారు. గత ప్రభుత్వ సిఎంకు రూ.లక్ష వరకు రుణ మాఫీ చేయడం కుదరలేదని, దమ్మున్న సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల వరకు రుణాలను మాఫీ చేసి మాటలు కాదు చేతల్లో నిరూపించుకున్న ముఖ్యమంత్రిని రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ప్రజా ప్రభుత్వంలో సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్నదని చెప్పారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుండి రైతులకు రైతు భరోసా అందుతుందని ఎకరాకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తారని ఎకరాకు 15 వేలు అని చెప్పి 12వేలు ఇస్తారా అని ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు మిత్తీలు కట్టడానికే



రాష్ట్ర బడ్జెట్ లో సగం పోతుందని తెలిపారు. ఆ అప్పులు లేకపోతే ఇచ్చిన హామీ కంటే కాంగ్రెస్ పార్టీ ఎక్కువగానే ఇచ్చేదని తెలిపారు. అప్పుల కారణంగా రైతులకు సహాయం చేయాలని ఉన్నా బడ్జేట్ ను జాగ్రత్తగా నిధులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పుడిప్పుడే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కుదుటపడుతుందని పరిస్థితి మెరుగయ్యాక మళ్ళీ పెంచుతామని రైతులకు హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కొండలకు, గుట్టలకు, రోడ్లకు, రియల్ ఎస్టేట్ వెంచర్ లకు రైతు బంధు ఇచ్చి రూ. 25వేల 672 కోట్లు దోచి పెట్టారని ఫైర్ అయ్యారు. కష్టపడే రైతులకు భరోసా అందచేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం. అదేవిదంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ. 12వేల సాయం అందుతుందని తెలిపారు. బిఆర్ఎస్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చి చేతులు దులుపుకున్నదని ప్రజా ప్రభుత్వం వచ్చాకే పరీక్షలు నిర్వహించి నియామక ఉత్తర్వులు ఇచ్చారని సభలో అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం కష్టపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనమందరం అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, బలవంత్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్, డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, సర్దార్ నగర్ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ఓబిసి మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మొయినాబాద్ మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, మర్పల్లి కృష్ణారెడ్డి, షాబాద్ దర్శన్, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, పిసిసి ప్రధాన కార్యదర్శి గౌరీ సతీష్, చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతా వెంకట్ రెడ్డి, మహిళా ప్రధాన కార్యదర్శి గోనే సరిత ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్ రెడ్డి, ముడిమ్యాల మాజీ ఎంపిటిసి స్వరూప, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గంగి యాదయ్య, మల్గారి మల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్లు, నరేందర్, జనార్ధన్, మల్లేష్, సత్తయ్య, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, రామచంద్రయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మహిపాల్ యాదవ్, మండల అధ్యక్షుడు మల్గారి కార్తీక్ రెడ్డి, షాబాద్ మండల అధ్యక్షుడు సురేందర్, మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గణపురం తరుణ్, పాషా, కేసారం శ్రీనివాస్, బూర్ల మహేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ మాణిక్యం, బురాన్ సురేష్, మండల కార్యదర్శి గోపాల్ యాదవ్, సాయి రెడ్డి, కన్నా, మహేందర్ ముదిరాజ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివశ్రీ చారిటబుల్ ట్రస్టు సహకారంతో ఐఎఫ్ పి బోర్డు ప్రారంభోత్సవం



**పరిగి, జనవరి 08 (ప్రజాజ్యోతి):**

శిక్షణ ఫౌండేషన్ శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐ ఎఫ్ పి ప్యానెల్ బోర్డును పరిగి మండలం రంగంపల్లి పాఠశాలలో శిక్షణ ఫౌండేషన్ సంస్థ సీనియర్ మెంటార్ నాగరాజు ఆధ్వర్యంలో మండల విద్యాధికారి గోపాల్ ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ గోపాల్ మాట్లాడుతూ శిక్షణ ఫౌండేషన్ వారు రంగంపల్లి పాఠశాలకు డిజిటల్ టీవీని అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు బి కృష్ణయ్య, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు శిక్షణ ఫౌండేషన్ మెంటర్స్ సమంత రమేష్ హనుమంతు కవిత తదితరులు పాల్గొన్నారు.

## కొత్త భవనంలోకి లైబ్రరీ

**-పరిశీలించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి**





**కొడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 8**

కౌడిపల్లి లోని పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయం లైబ్రరీలో కొనసాగుతుండడంతో శిథిలావస్థకు చేరిన లైబ్రరీని పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలోకి మారుస్తుండడంతో బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి పరిశీలించారు. పాత గ్రంథాలయం పాఠకులకు అనువుగా లేకపోవడంతో కొత్త భవనంలోకి మారుస్తున్నామన్నారు. లైబ్రరీలో కొనసాగుతున్న పంచాయతీ రాజ్ భవనాన్ని పక్కనే ఉన్న మరో భవనంలోకి షిఫ్ట్ చేసి లైబ్రరీని కొనసాగించాలన్నారు. పాఠకులకు లైబ్రరీ అందుబాటులో ఉంటే పోటీ పరీక్షలకు సిద్ధమవడానికి అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ వంశి కృష్ణ, జకిరుద్దీన్, పంచాయతీరాజ్ సిబ్బంది ఉన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్

**అడ్డాకుల, జనవరి 8 (ప్రజాజ్యోతి)**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్ సూచించారు. బుధవారం అడ్డాకుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు మారిన టెక్నాలజీతో ఫోన్లు, కంప్యూటర్ సాధనంగా నేరపూరిత చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తెలియని ఫోన్ నెంబర్ల నుంచి వాట్సప్ కాల్ గాని, వీడియో గాని వస్తే స్పందించవద్దని సూచించారు. బ్యాంకు వివరాలు, ఓటిపి వివరాలు ఎవరికి చెప్పకూడదని, చదువుకున్న తల్లిదండ్రులు లక్ష్యంగా నేరగాళ్లు డిజిటల్ అరెస్టుకు పాల్పడుతున్నారని తెలిపారు. ఉచిత ఆఫర్లను ఎరగా వేసి నేరాలకు పాల్పడుతున్నారని, తద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు మానసిక వేదనకు, ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీ ఫోన్లకు గుర్తు తెలియని అనుమానిత వ్యక్తులు, ఫోన్ చేసినప్పుడు లేదా మీరు మోసపోయినప్పుడు భయాందోళన చెందకుండా 100, లేదా 1930 టోల్ ఫ్రీ నెంబర్లకు



వెంటనే ఫోన్ చేయాలని కోరారు. విద్యార్థులు కూడా తల్లిదండ్రుల కలలను నిజం చేయడానికి మంచిగా చదువుకొని పోటీ పరీక్షలలో విజయం సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ, పోలీసులు, కళాశాల సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

# జక్లేర్ గ్రామాన్ని మండలం చేయాలని ఎంపీ డీకే అరుణకు వినతి పత్రం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 08 (ప్రజా జ్యోతి):**

బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గం మఖ్తల్ మండలం జక్లేర్ గ్రామాన్ని మండలం చేయాలని కోరుతూ గ్రామస్తులు ఎంపీ డీకే అరుణ ను మహబూబ్ నగర్ జిల్లా మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల మఖ్తల్ మండలంలో 6000 మందికి పైగా జనాభా తోపాటు 10 గ్రామాలు, రైల్వే స్టేషన్, ఎస్బిఐ బ్యాంక్, సబ్ పోస్ట్ ఆఫీస్, మరి ముఖ్యంగా రెండు జిల్లా కేంద్రాలకు వెళ్లే రహదారులు, 167 జాతీయ రహదారి పక్కన ఉన్న జక్లేర్ గ్రామాన్ని మండలం చేయాలని కోరుతూ మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. మండలానికి కావలసిన అన్ని వసతులు గల జక్లేర్ గ్రామాన్ని మండలం చేయాలని గ్రామస్తులు ఎంపీ డీకే అరుణకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, సత్య, శ్రీనివాసులు, మాధవరావు,



ఓంప్రకాష్, అనంత్ రెడ్డి, బాల్ రెడ్డి లింగారెడ్డి, దామోదర్, బాలరాజ్, రాజేందర్ రెడ్డి, అంజి, శేఖర్ రెడ్డి జైపాల్ రెడ్డి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిజెపి మాజీ ఎంపీ రమేష్ బిధురి దిష్టిబొమ్మ దగ్ధం

**- రమేష్ భిధురి వెంటనే ప్రియాంక గాంధీకి క్షమాపణ చెప్పాలి**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 08 (ప్రజా జ్యోతి):**

ఏఐసీసీ అగ్ర నాయకురాలు,వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ పై బీజేపీ మాజీ ఎంపీ రమేష్ భిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఖండిస్తూ బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిజెపి మాజీ ఎంపీ రమేష్ భిధురి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి పిలుపు మేరకు దిష్టి బొమ్మను దగ్ధం చేయడమైందని,ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపి రమేష్ భీధురి వెంటనే క్షమాపణ చెప్పాలని అలాగే బీజేపీ పార్టీ



నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మఖ్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్, భాస్కర్, ఆనంద్, షేక్ సర్ఫరాజ్, మహేష్ కుమార్ రెడ్డి, అశోక్ గౌడ్, రావు పాషా, చెన్నయ్య, అఫ్రోజ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లా పరిధిలో చైనా మంజా నిషేదం

**నారాయణపేట జిల్లా**

పరిధిలో చైనా మాంజ పై నిషేధం విధించడం జరిగిందని, జిల్లా లో ఎవరైనా చైనా మంజా అమ్మిన,దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రకటనతో తెలిపారు.రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని,నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యావరణానికి విపత్తుగా మారడం తో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,చైనా మాంజా విక్రయాలు,వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు.చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు.అదే క్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి.ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించాం అని ఎస్పి తెలిపారు.చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే.చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా కూడా వుంటుంది అని తెలిపారు. జిల్లా పరిధిలో అన్ని ప్రాంతాల్లో చైనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతొందని ప్రధానంగా ప్రజలు సైతం చైనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని, అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్పీ గారు ప్రజలకు సూచించారు.

## పాఠశాలల్లో రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి08:**

నారాయణపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాల ను సందర్శించి విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలను చివరగా ఏ అధికారి విజిట్ చేశారని హెచ్ ఎం ను అడిగి తెలుసుకున్నారు. చివరగా ఎంపీడీఓ పాఠశాలను విజిట్ చేసినట్లు తెలుసుకున్న కలెక్టర్ విజిటర్ రిజిస్టర్ ను చూశారు. కానీ అందులో ఎంపీడీఓ విజిట్ చేసినట్లు సంతకం లేకపోవడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎవరైనా జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాఠశాల విజిట్ కు వస్తే వారితో రిజిస్టర్ లో సంతకాలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఫుడ్ టేస్ట్ రిజిస్టర్, అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్, స్టూడెంట్ ఫుడ్ కమిటీ రిజిస్టర్, స్టాక్ రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం టేస్ట్ చేసిన తర్వాత భోజనం ఎలా ఉందో రిమార్క్ ను రిజిస్టర్ లో రాయాలన్నారు. గుడ్, యావరేజ్, నార్మల్ ఇలా మూడు రకాల అభిప్రాయాలను తప్పనిసరిగా రాస్తేనే మరుసటి రోజు ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటారని చెప్పారు. మోను పట్టికను చూశారు. 6వ తరగతి గదిలోకి వెళ్ళిన కలెక్టర్ విద్యార్థులు కింద కూర్చోవడం చూసి విద్యార్థులకు సరిపడా బెంచీలు లేవా అని ప్రశ్నించారు. ఒక్కో తరగతిలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, తెలుగు, ఇంగ్లీష్ తరగతులను కంబైడ్ గా నిర్వహించడం వల్ల బెంచీలు సరిపోవడం లేదని హెచ్ ఎం తెలిపారు. అయితే ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు.. ఎంత మంది గైర్హాజరు అయ్యారో బోర్డు మీద రాయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పై అంతస్తులో గల ఓపెన్ హాల్ కు ఎందుకు తాళం వేశారని అడిగారు. ఓపెన్ హాల్ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ తనకు బిల్లు చెల్లించలేదని హాల్ కు తాళం వేసుకుని వెళ్లారని డీఈఓ గోవిందరాజులు కలెక్టర్ కు తెలిపారు. నిర్మాణం పూర్తయిన తర్వాత బిల్లు ఇచ్చినా.. ఇవ్వక పోయినా తాళం వేసుకుని వెళ్లరాదని, వెంటనే హాల్ ను తెరిపించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పాఠశాల లో బియ్యం బస్తాలను కలెక్టర్ పరిశీలించారు. బియ్యం, వంటకు వినియోగించే సరకులను నిల్వ ఉంచే గది ఎల్లపుడూ శుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు. అలాగే రాగి జావ సామాగ్రిని కూడా ఆమె చూశారు. స్టాక్ నిల్వ ఉంచే గదిలో సెల్ఫ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గత నెల బియ్యం స్టాక్ ఎప్పుడూ వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగది లోకి వెళ్ళిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు వండు తున్న అన్నం, పప్పు ను చూసి మెనూ ప్రకారం పప్పుతో పాటు కర్రీ కూడా వండాలని ఎందుకు వండ లేదని ఏజెన్సీ యువకులను నిలదీశారు. మెనూ ప్రకారమే బిల్లులు తీసుకుంటున్నారని అలాంటప్పుడు మెనూ ప్రకారమే పెట్టాలని తేల్చి చెప్పారు. తమకు గత ఆరు నెలలుగా బిల్లులు రాలేదని వంట ఏజెన్సీ నిర్వాహకులు కలెక్టర్ కి తెలపడంతో సంతృప్తి చెందని ఆమె ఎన్ని సంవత్సరాలుగా ఏజెన్సీ నడుపుతున్నారని కలెక్టర్ ప్రశ్నించగా 20 సంవత్సరాల నుంచి నడుపుతున్నట్లు ఏజెన్సీ నిర్వాహకురాలు చెప్పడంతో 6 నెలల బిల్లులు రాకపోతే మెనూ ప్రకారం భోజనం పెట్టరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ పాటించని ఏజెన్సీ నిర్వాహకురాలికి మోమో జారీ చేయాలని డీఈఓ ను ఆదేశించారు. మొత్తం పాఠశాల విజిట్లకు సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్లను పరిశీలించి,పూర్తిస్థాయిలో రిపోర్ట్ తనకు ఇవ్వాలని డీ ఈ ఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, మున్సిపల్ కమిషనర్ సునీత,పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వహణ సమన్వయకర్త యాదయ్య శెట్టి పాల్గొన్నారు.

## సామాన్య కూలీలకు దినసరి కూలీలు పెంచాలని అడిషనల్ కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించిన డాక్టర్ ప్రేమ్ కుమార్

**గద్వాల (ప్రజాజ్యోతి) జనవరి 8 :**



గద్వాల్ జిల్లా లో పంటపొలాల్లో పనిచేసే సామాన్య దినసరి కూలీ లకు రేట్లు పెంచాలనీ సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎన్నో సంవత్సరాల నుండి దినసరి కూలీలు తక్కువ కూలికి పనిచేస్తున్నారని కాలానుగుణంగా టెక్నాలజీ పెరిగే కొద్దీ ప్రతి పనికి యంత్రాలను తీసుకురావడం నిరుపేద కుటుంబంలో ఉండి వారి జీవన విధానం చాలా దుర్బలంగా ఉంటుంది. ఎన్ని యుగాలుమారినా వారి జీవితం మొత్తం పొలాల్లోనే గడిచి పోతుందనీ,ఎన్నో సంవత్సరాల నుండి తక్కువ కూలికి పని చేస్తూ జీవనం గడుపుతున్నారని అలాంటి వాళ్ళను ఆదుకోవాల్సిన భాధ్యత ప్రభుత్వం పై ఉందని, ఎన్నో ఏళ్లుగా కష్ట పడుతున్న వారి జీవన విధానం లో ఎటువంటి అభివృద్ధి లేకపొగ,వారి పిల్లలకు మంచి విద్యాను అందించలేకపోతున్నారనిమంచి ఆరోగ్యాన్ని అందించలేక పోతున్నారని పై విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని అడిషనల్ కలెక్టర్ తనవిశేష అధికారాన్ని ఉపయోగించి కూలి రేట్లు పెరిగేలా చెయ్యాలనీ డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.

## యువత సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**ఎస్సై బాలకృష్ణ... చిన్నకోడూర్, జనవరి8 (ప్రజా జ్యోతి):**



యువత చెడు మార్గంలో వెళ్లకుండా సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని. ఎస్సై బాలకృష్ణ పిలుపునిచ్చారు. బుధ వారం పోలీస్ స్టేషన్లో మండల పరిధిలోని కిష్టపూర్ గ్రామానికి చెందిన పసుల రాజు కుమార్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించా రు. ఈ సందర్భంగా ఎస్సై బాలకృష్ణ , రాజ్ కుమార్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మాట్లాడుతూ యువత కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ని యువకులు మద్యం డ్రగ్స్ సిగరెట్టు తదితర చెడు వాసనాలకు వైపు వెళ్లొద్దన్నారు. నేడు జరుగుతున్న పరిణామాల పై యువత అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు చేదోడు వాదోడుగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారం అందిం చాలని కోరారు. కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షులు అరుకాల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ఎస్సై బాలకృష్ణ యువతను ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఎస్సై చూపిన మార్గంలో ప్రతి యువతీ యువకులు ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన: మాజీ ఏమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి





**నారాయణపేట జిల్లా ప్రజాజ్యోతి జనవరి08:**

నారాయణపేట జిల్లా కోత్తపల్లి మండలంలోని భూనిడ్ గ్రామానికి చెందిన మహిపాల్ గౌడ్, గత మూడు నాల్గు రోజుల క్రితం బైక్ ఆక్సిడెంట్ కి గురికావడం జరిగింద.అట్టి విషయం తెలుసుకున్న మాజీ ఏమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మహబూబ్నగర్ లోని ఎస్వీఎస్ హాస్పటల్ కి వెళ్లి మహిపాల్ గౌడ్ గారిని కలసి వారిని పరామర్శించిన వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎక్కమేడ్ గ్రామ మాజీ సర్పంచ్ నర్సాప్ప,గత నాల్గు రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందారు.మాజీ ఏమ్మెల్యేఎక్కమేడ్ గ్రామంలో మాజీ సర్పంచ్ గారి ఇంటిదగ్గర కు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి భరోసా కల్పించారు. ఉమ్మడి మద్దూర్ మండల నాయకులు తదితరులు పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించిరు.

## అందుబాటులో 108 అంబులెన్స్



**వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలో జీవీకే. ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడుపుతున్న 108 సేవలను వినియోగించు కోవాలని జిల్లా మేనేజర్ డి రత్నమయ్య తెలిపారు .విధి నిర్వహణలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో 108 అంబులెన్స్ ఆయన తనిఖీ చేశారు. అంబులెన్స్ లోని పరికరాలను రికార్డులను పరిశీలించారు మండలంలోని ప్రజలందరూ అత్యవసర పరిస్థితుల్లో 108 కు కాల్ చేసి ఉచితంగా అంబులెన్స్ ను వినియోగించు కోవాలని కోరారు .24 గంటలు అంబులెన్స్ చిన్నంబావి ఎంపీడీవో ఆఫీస్ దగ్గర అందుబాటులో ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమం లో సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నరేందర్ మరియు పైలట్ రాఘవేందర్ పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి

**– బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు పీకే నరసింహ**

**మక్తల్ నియోజకవర్గ, జనవరి 08 (ప్రజా జ్యోతి):**



నిన్న హైదరాబాద్లో బీజేపీ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని బీజేవైఎం తీవ్రంగా ఖండిస్తుందని టౌన్ అధ్యక్షుడు పీకే నరసింహ పత్రికా ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక పార్టీ కార్యాలయం పై దాడికి పాల్పడిన తీరు సరైనది కాదని బిజెపి పార్టీ కార్యాలయం పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను తక్షణమే అరెస్ట్ చేయాలి లేని పక్షంలో కాంగ్రెస్ నేతలకు ఏ విధంగా బుద్ధి చెప్పాలో అదే రీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దౌర్జన్యం గుండాయిజం పెరిగిపోయిందని దీనిని కట్టడి చేయకపోతే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ కార్యకర్తలను రోడ్లపై తిరుగనివ్వమని సందర్భంగా బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు పీకే నరసింహ హెచ్చరించారు.

## రంగవల్లులు సంప్రదాయానికి ప్రతీకలు

**– ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రంగవల్లుల పోటీలు**

**చేవెళ్ల జనవరి 08(ప్రజా జ్యోతి):**




రంగవల్లులు సంప్రదాయానికి ప్రతీకలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచనలత అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మహిళా సాధికారకత ఇతి వృత్తం పై సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కళాశాలలో రంగ వల్లుల పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులు వివిధ రంగవల్లులు తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత మాట్లాడుతూ..సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించాలన్నారు. మహిళలు వసుధైక కుటుంబం అనే భావనకు రథ సారథులని అన్నారు. రంగవల్లులు వేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.రమేష్ బాబు, డా. సూర్య నారాయణ, డా.విజయలక్ష్మి తులసి శ్రీ మది విష్ణు ప్రియ రాగిని, కాగిరి, స్వర్ణలత, నాగ మని, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# డ్రైవింగ్ చేస్తూ కరాటేలో బ్లాక్ బెల్టర్ గా శిక్షణ

**– ఓపెన్ నేషనల్ మార్షల్ ఆర్ట్ చాంపియన్ గా సత్తా చాటిన కే.లింగం**

**దుబ్బాక, ప్రజా జ్యోతి**



బుషోడో మార్షల్ ఆర్ట్ అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో సికింద్రాబాద్ సాయి కృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్లో కరాటే బ్లాక్ బెల్ట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో దుబ్బాక మండలం పద్మనాభుని పల్లి గ్రామానికి చెందిన కండ్లకొయ్య లింగం ఇటీవల పాల్గొని సత్తా చాటగా, అతడి కుమారుడు శశివర్ధన్ సిక్స్ మార్షల్ ఆర్ట్ లో ప్రథమ స్థానంలో గెలిచాడు. ఈ సందర్భంగా వారికి ఓపెన్ నేషనల్ మార్షల్ ఆర్ట్ చాంపియన్ 2025 తరఫున మెమెంట్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కె .లింగం మాట్లాడుతూ ఓపెన్ నేషనల్ మార్షల్ ఆర్ట్ చాంపియన్ 2025 లో బ్లాక్ బెల్ట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.గత పదేళ్లుగా డ్రైవింగ్ చేస్తూ కరాటే శిక్షణను గ్రాండ్ మాస్టర్ డొక్కా గోపన్న వద్ద బ్లాక్ బెల్ట్ శిక్షణ తీసుకున్నట్లు తెలిపారు. తన కుమారుడు, కూతురికి చిన్నతనం నుండి కరాటే శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కరాటే శిక్షణలో తన కుమారుడు పట్టుదలతో కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మార్షల్ ఆర్ట్ లో బహుమతి సాధించడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థినులకు కూడా కరాటే శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమాజంలో రోజు రోజుకూ బాలికలపై దాడులు, అత్యాచారాలు చోటు చేసుకుంటున్నాయి. ఏ సమయంలో ఏ ఆపద వస్తుందో తెలియని పరిస్థితి. ఇలాంటి సందర్భంలో వాటిని ఎదుర్కొనేందుకు బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం రాణిలక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ కోసం పాఠశాల స్థాయి నుంచే ఉచితంగా కరాటేలో శిక్షణ నేర్పుకోవాలని సూచించారు. కరాటే శిక్షణలో తండ్రి,కొడుకులు ప్రతిభ కనబరచడంతో గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :**



దుద్దెడ గ్రామంలోని చారిత్రక మహిమాన్విత శైవ క్షేత్రం శ్రీ స్వయంభూ శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని బుధవారము స్థానిక ఆలయ ప్రాంగణంలో విడుదల చేశారు. శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర సేవా సమితి ట్రస్టు చైర్మన్ మంచాల శ్రీనివాస్ ట్రస్ట్ సభ్యులు, గ్రామ యువజన సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రముఖులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. జనవరి 24వ తేదీ శకటోత్సవం, జనవరి 25న దిష్టికుంభాలు, రథం ఆలయ ప్రదక్షిణం, మర్నాడు 26 జనవరి ఆదివారం రోజున స్వయంభూవునికి పార్వతీదేవితో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తామని చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమానికి భారీగా ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అదే రోజు సాయంత్రం నిర్వహించే రథోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ దివంగత గొల్లపల్లి రామచంద్రమూర్తి శర్మ మార్గదర్శకంలో గడిచిన దశాబ్ద కాలంగా ఆలయాన్ని అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కించడం పై ట్రస్ట్ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు అనంతుల నరేందర్ , పబ్బోజు శ్రీనివాస్, కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు మంచాల చిన్న శ్రీనివాస్, నూనె కుమార్ యాదవ్ , మంచాల కృష్ణమూర్తి, నర్ర దేశాయ్ రెడ్డి, గోనె శ్రీనివాస్, అమిరిశెట్టి వెంకటేశం, పబ్బోజు రాజయ్య, మాజీ సర్పంచ్ మహదేవ్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు గుండెల్లి ఆంజనేయులు, మిద్దె శివకుమార్, కాంగ్రెస్ నాయకులు కొమ్ము మల్లికార్జున్, పంజ చిరంజీవి, భాస్కర్ గౌడ్, బారాస నాయకులు దోమల ఎల్లం యాదవ్, చిలుముల రామ్మోహన్, బిజెపి నాయకులు మారెపల్లి భూమలింగం గౌడ్, వడ్లకొండ శ్రీహరి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ - కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించిన కొమిరిశెట్టి సాయిబాబా

**శేరిలింగంపల్లి,08, (ప్రజాజ్యోతి):**



సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ,5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా బుధవారం శేరిలింగంపల్లి ఎంఐజి డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ.పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి.నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి,సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు.ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి.గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది.ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు.ఈ పోటీలలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కవిత,కళాశాల సిబ్బంది మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జొన్న పంట పై కత్తెర పురుగు. మొగిలి పురుగు.ఆశించే తెగుళ్ల గురించి రైతులకు పలు సూచనలు.

- ఏ డి ఏ నూతన్ కుమార్.

కల్హేర్. 8. జనవరి ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం లోని కృష్ణాపూర్ గ్రామాన్ని నారాయణఖేడ్ ఏ డి ఏ నూతన్ కుమార్, ఏ.వో.కృష్ణవేణి బుధవారం రైతుల కు చెందిన పంట పొలాలను సందర్శించారు. రైతులు స్థానికంగా సాగు చేస్తున్న జొన్న పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు ప్రస్తుతం జొన్న పంట ఒక నెల నుంచి 50 రోజుల దశలో ఉన్నట్లు వ్యవసాయ అధికారులు గుర్తించారు. జొన్న పంటపై మొగి పురుగు, కత్తెర పురుగు ఆశించినట్లు గుర్తించడం జరిగింది. ఆశించిన చీడపురుగులను తొలగించడానికి రైతాంగానికి తగిన మోతాదులో వ్యవసాయ అధికారులు చెప్పినటువంటి క్రిమి సంహారిక మందులు పిచికారి చేయాలని రైతుకు సూచించారు. ప్రతి రైతు వ్యవసాయ అధికారులకు సమాచారం అందించి తమ జొన్న పంటలను రక్షించుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో



నరసింహారెడ్డి. స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగరాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట...

- బాలానగర్ డివిజన్ అభివృద్దే మాకు ముఖ్యం...
- ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి...

బాలానగర్, జనవరి 08 (ప్రజా జ్యోతి) :

నగరాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. బుధవారం బాలానగర్ డివిజన్ లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేయనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ పరిశీలించారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అయ్యేంతవరకు బాలానగర్ ప్రాంతవాసులు ఫతేనగర్ డివిజన్ కు సంబంధించిన హిందూ స్మశాన వాటికలోకి వెళ్లడానికి రోడ్డు మధ్యలో ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగా అక్కడ మనుషుల రాకపోకలకు డివైడర్ గేట్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. పక్కనే ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు గ్రీనర్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని అన్నారు. సాయి నగర్ నుండి బొజ్జయి కళ్యాణ మండపం వరకు అసంపూర్తిగా మిగిలిపోయిన నాలా రిటైనింగ్ వాల్ బెడ్ పనులను చేపట్టేందుకు ప్రతిపాదన చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్



లక్ష్మయ్య ,డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషరీస్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్, పులి శివకుమార్ గౌడ్, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కుక్కల రమేష్, బందీగా బలనర్సింహ, మాదరి శ్రీనివాస్, ముక్తార్ అహ్మద్, కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్, రవిగౌడ్, కుమార్, సదాగౌడ్, వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# డ్రైవర్ రాము కి రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...

కూకట్ పల్లి, జనవరి 08 (ప్రజా జ్యోతి) :

పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఇండస్ట్రీ ఏరియా లో "మోనో తరిలం కంపెనీ"లో రాము అనే డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా అతను డ్రైవర్ గా పని చేస్తూ ఉండేవాడు. కొన్ని అనివార్య కారణాల వల్ల డ్రైవర్ గ రాము విధులకు వెళ్లడం మానేశాడు."మోనో తరిలం కంపెనీ" లో ఓనర్ హరిలాల్, సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం ఇవ్వకుండా డ్రైవర్ రాము ని ఇబ్బంది పెట్టారు. రావలసిన మొత్తం 60,000/- రూపాయల వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి అతని బెదిరించి పంపించేవాడు. అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మిత్రులు డ్రైవర్ ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ రాము కు జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన కంపెనీ దగ్గరికి వెళ్లి ఓనర్



హరిలాల్ తో మాట్లాడి రాము కి రావలసిన వేతనం గురించి మాట్లాడి రావలసిన రెండు నెలల వేతనం 60, వేల రూపాయలు డ్రైవర్ రాము కి ఇప్పించడం జరిగింది. డ్రైవర్ వి.జె రాము, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం మరువలేనిది

- విద్యార్థులకు దుప్పట్లు, నోట్ పుస్తకాలు పంపిణీ
- ఎంఈఓ మాధవరెడ్డి




జగదేవపూర్: 08 జనవరి (ప్రజాజ్యోతి)

దాతల సహకారం మరువలేనిదని ఎంఈఓ మాధవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మారేడుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు తూగు వర్గాల వారేనని, వారికి సేవలు చేసేందుకు ముందుకు వచ్చిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మారేడుపల్లి లయన్స్ క్లబ్ వారు పాఠశాలకు ఇప్పటికే రెండు సార్లు సేవలు అందించారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని వివరించారు. విద్యార్థులు భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని విద్యను అభ్యసించాలన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సుంకి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సేవలు చేయడమే క్లబ్ లక్ష్యమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సైదులు, కనకయ్య, గోపికళ, పీఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య, ఉపాధ్యాయులు సత్తయ్య, అమృతమ్మ, నవిత, నాగరాజు, భాస్కర్, సంతోషి మాత, నాయకులు దయానంద్ రెడ్డి, ఆదర్శ కమిటీ కన్వీనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ఫెస్టివల్ లో తీరొక్క రుచులు

ఎంఈఓ మాధవరెడ్డి

జగదేవపూర్:08జనవరి(ప్రజాజ్యోతి)



ఫుడ్ ఫెస్టివల్ తో పోషకాహారం ఉంటుం దని, చిరు ధాన్యాలతో ఆరోగ్య మని ఎంఈఓ మాధవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల లో తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తయారు చేసుకుని వచ్చిన వంటకాలను, పండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో తల్లిదండ్రులతో సమావేశంలో భాగంగా తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పోష కాహారంలో విటమిన్లు ఉంటాయని, సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతాయన్నారు. ఫుడ్ ఫెస్టివల్ వల్ల పౌష్టికాహారం పట్ల అవగాహన కలుగుతుందని తెలిపారు. సర్వపిండి, జొన్న రొట్టే, చిరు ధాన్యాలతో తయారు చేసి తీసుకవచ్చిన విద్యార్థులను, తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. పోషకాహారం తీసు కోవడంతో విద్యార్థుల్లో రోగని రోధక శక్తి పెరుగు తుందని, ఎదుగుదల ఉంటుందని వివరించారు. తల్లిదండ్రులు పిల్లల నడవడికల పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యాను అందించినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య అందుతుందని వివరించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్య క్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుసైదులు, కనకయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపికళ, ఉపాధ్యాయులు సత్తయ్య, అమృతమ్మ, భాస్కర్, నాగరాజు, బాల్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య, వివిధ పార్టీల నాయకులు దయానంద్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా....

**- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్**



కూకట్ పల్లి, జనవరి 08 (ప్రజా జ్యోతి) :

నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా నియమించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి, జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబ కి, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు కి గంగుల అంజలి యాదవ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గంగుల అంజలి యాదవ్ మాట్లాడుతూ పార్టీకి అంకిత భావంతో, నిబద్ధతతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు. పార్టీ కార్యక్రమాలు ఇదే స్థాయిలో తాము కష్టపడి చేస్తామని, మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్తు, ప్రజల్ని చైతన్యవంతం చేస్తామని, ప్రతి క్షణం ప్రజల కోసం పనిచేస్తూ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**- షాబాద్ సీఐ కాంతా రెడ్డి, చేవెళ్ల ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి**




చేవెళ్ల జనవరి 06(ప్రజా జ్యోతి):

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని షాబాద్ సీఐ కాంతా రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి లు అన్నారు. స్వామి వివేకానంద 162 వ జయంతి ఉత్సవాలలో భాగంగా బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని స్థానిక వివేకానంద కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ సి. జైపాల్ రెడ్డి, డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డిల ఆధ్వర్యంలో విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడా పోటీలను సిఐ కాంత రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి దోహదపడతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని, రాష్ట్రస్థాయి, జాతీయ పోటీల్లోనూ రాణించాలని తెలిపారు. క్రమశిక్షణతో చదువుకుంటే విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను సులువుగా ఛేదించవచ్చన్నారు. విద్యార్థులు గెలుపోటములను సమానంగా తీసుకొని ఒకరి పట్ల ఒకరు స్నేహ భావం కలిగి ఉండాలాన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సి . జైపాల్ రెడ్డి మాట్లాడుతూ. క్రీడా పోటీలు నాలుగు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు స్వామి వివేకానంద జయంతి రోజున బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్య క్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## కేపిహెచ్బి కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**- చూపరులకు నయనానందాన్ని కలిగించిన ముగ్గులు...**

కూకట్ పల్లి, జనవరి 08 (ప్రజా జ్యోతి) :



సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం కేపీహెచ్బీ కల్చర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఫోర్త్ ఫేస్ షటిల్ కోర్టు గ్రౌండ్ లో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొనడానికి 120 మంది పేరు నమోదు చేసుకొని ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీలలో గెలు పొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి 5000 రూపాయలు, రెండవ బహుమతి 4000 రూపాయలు, మూడో బహుమతి 3000 రూపాయలు, నాలుగో బహుమతి 2000 రూపాయలు, ఐదవ బహుమతి 1000 రూపాయలు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్ట్ బాక్స్ లను అందించారు. సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొని ముగ్గులు వేసిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బి సంజీవరావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంధ్య, రేష్మ, మాకదూమ్ బాయ్, నజీర్ బాయ్, దేవ సహాయం రవి, బిజెపి లక్ష్మి, బాబురావు, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, అసోసియేషన్ సభ్యులు సుబ్బు, మనీ, ఆర్కే చౌదరి, కళ్యాణ్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల బారిన పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలి...





**-యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదు...**

**- డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన బాలానగర్ సీఐ నరసింహరాజు...**

బాలానగర్, జనవరి 08 (ప్రజా జ్యోతి) :

డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు అన్నారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాడీ గ్యారేజ్ జిమ్ లో బాలానగర్ పోలీసులు డ్రగ్స్, సైబర్ నేరాలపై మంగళవారం సాయంత్రం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు ప్రమాదకరమన్నారు. ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు, యువత టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని తెలిపారు. అంతేకాక గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్‌నెంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసులకు, ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని ఆయన కోరారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దు కొనాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని మహిళలపై చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హాజీ మియా, ఏఎస్ఐ ఆంజనేయులు, జిమ్ నిర్వాహకులు ఇనాయత్ ఖాన్, ఓమర్ షరీఫ్ ఇతరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలి

**- సత్యసాయి గ్రామర్ హైస్కూల్లో ట్రాఫిక్ అవగాహన సదస్సు**

చేవెళ్ల జనవరి 08(ప్రజా జ్యోతి):




విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ ఏసిపి ఏ బాలాజీ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీసులు శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని మైనర్ వాహనాలు నడపకూడదని తెలిపారు. వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డుపై పార్క్ చేయరాదని ఒకవేళ మీ వాహనం బ్రేక్ డౌన్ అయితే వెనుక వైపున రిఫ్లెక్టివ్ ట్రయాంగిల్ ఉంచాలన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే స్టాప్ అండ్ గో అనే పద్ధతిని పాటించి వాహనాలను నడపాలన్నారు. యూటర్న్ చేసేటప్పుడు అవతలి రోడ్డు మీద వస్తున్న వాహనాలను గమనించి ఎలాంటి వాహనాలు రానప్పుడు మాత్రమే యూటర్న్ చేయాలని సూచించారు. మార్నింగ్ వర్క్ చేసే వాళ్ళు వీలైనంత వరకు జాతీయ రహదారులను ఉపయోగించరాదన్నారు. పాదా చారులు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటాలని సూచించారు. సీటు బెల్ట్ పెట్టకుని వేగా నియంత్రణ పాటించాలన్నారు. మద్యం తాగి వాహనం నడిపిస్తే కఠిన చర్యలు తప్పవని ట్రిబుల్ రైడింగ్ సెల్ ఫోన్ డ్రైవింగ్ వంటి వాటి వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలను నడపాలని వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అప్పలనాయుడు, స్నేహలత రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు బస్ డ్రైవర్ ట్రాఫిక్ ఎస్ఐ అశోక్ ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి , జనవరి 8 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి: –**

ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. 2025–26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025–26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం లోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సి.ఓ.ఈలో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాల కోసం




ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# దివ్యాంగులకు ఉపాధి కల్పించడమే జాబ్ మేళా లక్ష్యం

**– జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**– దివ్యాంగుల జాబ్ మేళా ను ప్రారంభించిన కలెక్టర్**

**సంగారెడ్డి, జనవరి 08, ప్రజా జ్యోతిని ప్రతినిధి :-**

జిల్లాలోని దివ్యాంగులకు ప్రైవేట్ సెక్టార్ లో ఉద్యోగాలు ఇప్పించి వారికి ఉపాధి కల్పించడం హర్షించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు బుధవారం జిల్లాలోని దివ్యాంగుల కు ఉపాధి కల్పించడం కోసం జిల్లా ఉపాధి కల్పన శాఖ మహిళా శిశు వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ లు సంయుక్తంగా ఏర్పాటు చేసిన జాబ్ మేళాను సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని దివ్యాంగులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఉపాధి కల్పనా శాఖ, జిల్లా మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధులు వికలాంగుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో జిల్లాలోని వివిధ కార్పొరేట్ కంపెనీలు ప్రైవేట్ సెక్టార్ కంపెనీలలో వారి అర్హతల మేరకు ఉద్యోగాలు కల్పించడం కోసం ప్రత్యేకంగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు . ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగులు సాధారణ పౌరుల వలె మెరుగైన జీవితం గడపడం కోసం ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకొని దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. జాబ్ మేళాలు సుమారు 200 ఉద్యోగాలను



32 కంపెనీలు కల్పించడానికి ముందుకు వచ్చాయన్నారు. జాబ్ మేళాకు సుమారు 156 మంది దివ్యాంగులు హాజరయ్యారని, షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థులు 57, ఎనిమిది మంది అభ్యర్థులకు నియామకం పత్రాలు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో సుమారు ఐదువేల వరకు వివిధ రకాల కంపెనీలు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చే నెలలో నిర్వహించే జాబ్ మేళాకు జిల్లాలోని అన్ని కంపెనీలు భాగస్వామ్యం అయ్యేలా చూడనున్నట్లు తద్వారా ఎక్కువమంది దివ్యాంగులకు ఇతర నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. తక్కువ సమయంలో జాబ్ మేళా ఏర్పాటుకు కృషిచేసిన జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి అనిల్ కుమార్జి,ల్లా మహిళా సంక్షేమ అధికారిని లలిత కుమారిలను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, యూత్ ఫర్ జాబ్స్ మేనేజర్ అశ్విన్, వివిధ కంపెనిల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సారెడ్డి భూపతిరెడ్డి ని కలిసి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆహ్వానించరు

**కుత్బుల్లాపూర్ జనవరి 8(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట లోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన నూతన కమిటీ సభ్యులు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి కలిసి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరేందర్ రెడ్డి,బుచ్చిరెడ్డి,శ్రీనివాస్ చారి,రవీందర్, వేణు, రాష్ట్ర ఓబీసీ సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్,అరుణ్,రవి తదితరులు పాల్గొన్నారు



## సంగారెడ్డి సెంట్రల్ జైలు కంది నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సందర్శన



**సంగారెడ్డి , జనవరి 8 , ప్రజా జ్యోతి న్యూస్ :-**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారి సుచనలతో జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి శ్రీ.బి.రమేష్ సెంట్రల్ జైలు కంది నందు తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్స్లు, గదులు, వంట గది, మరియు బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసు కున్నారు అన్ని ఖైదీలు బెరక్స్లు క్షున్నంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ కి తెలియజేసారు. మరియు వారికీ ఖైదీలతో వారికీ సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయ, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. మరియు ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది ఖైదీల కోసం వన్డే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ , జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పను నమ్మిన వారికి అభయం

**– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**నందిగామ, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి):**

అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న వారికి స్వామి అభయం ఉంటుందని జీవితంలో నియమనిష్ఠల ద్వారా ఒక మంచి జీవనాన్ని కొనసాగించేందుకు ఈ కఠోర దీక్ష ఉపయోగపడుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం నందిగామ మండలం అయ్యప్ప స్వామి దేవాలయంలో అంతిరెడ్డి గూడ గ్రామానికి చెందిన అంబటి అంజి యాదవ్ స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్ హాజరయ్యారు. ఆయనతోపాటు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ స్వామి కూడా హాజరై భిక్షను స్వీకరించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా అయ్యప్ప నామస్మరణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ .. స్వామి దీక్ష ఎన్నో కఠోర నియమాలతో కొనసాగుతుందని అయినా కూడా స్వామిపై అపారమైన భక్తితో కొనసాగుతున్న దీక్ష ఎంతో గొప్పదని అన్నారు. అయ్యప్ప దీక్ష ద్వారా సమాజంలో ప్రజల్లో ఎంతో మార్పు ఉంటుందని లోక కళ్యాణార్థం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా బిక్షకు ప్రత్యేకంగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ స్వామి అయ్యప్ప పూజతో తరించారు.

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా జరభద్రం: సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు
- కొత్తవారి కదలికలపై సమాచారం అందించాలి
- కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం



**శేరిలింగంపల్లి, జనవరి 08 (ప్రజాజ్యోతి):**

సైబరాబాద్ సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ పోలీసులు తెలిపారు . సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పోలీసులు పలు సూచనలు చేశారు. సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిది.సైబరాబాద్ కమీషనరేట్లో పోలీసులు సీఎస్‌ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు.తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు.ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు,పరిసరాలు,షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి.విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు.ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి.మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి, వాటిని కూడా గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడుతారు అన్న విషయాన్ని గమనించండి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి.ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలి.

## కబ్జా చెరలో ఉన్న నక్షబాట ప్రభుత్వ భూమిని విడిపించాలి

- తహశీల్దార్ గౌతమ్ కుమార్ గ్రామస్తులు వినతి పత్రం అందజేత



**మొయినాబాద్ జనవరి 08 ( ప్రజా జ్యోతి)**

కబ్జా చెరలో ఉన్న ప్రభుత్వ భూమిని చెర విడిపించాలని గ్రామస్తులు మండల తహసిల్దార్ గౌతమ్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. మండలంలోని పెద్ద మంగళారం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 370,371,372 గల ప్రభుత్వ భూమి,నక్ష బాటను విడిపించాలని కోరారు. ఈ సందర్భంగా మొయినాబాద్ నుండి అమీర్ గూడా మీదుగా చిన్న షాపూర్ గ్రామానికి వెళ్లే నక్ష బాటను ప్రీమియర్ కాసా బ్లాంకా వెంచర్ ఆధీనంలో ఉన్నందున వెంచర్ అధికారులు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి లోపలికి అనుమతించకుండా గేటు వేయడంతో గతంలో కొన్ని ఏండ్ల క్రితం ఉన్న బాట పూర్తిగా వెంచర్ ఆధీనంలోకి వెళ్లిపోయిందని. వెంచర్ లో ఉన్న ప్రభుత్వ భూమిలో పల్లె ప్రకృతి వనం మొక్కలు గతంలో నాటిన వాటిని వెంచర్ నిర్వాహకులు పెరికివేస్తున్నారని, అడ్డు అదుపు లేకుండా వెంచర్నిర్వాహకులు చేస్తున్న ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. గ్రామస్తులు వెంచర్ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూమి మరియు నక్ష లింక్ బాటను విడిపించాలని మండల తహసిల్దార్ గౌతం కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గౌతమ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ నక్ష బాట మరియు ప్రభుత్వ భూమి కోసం సర్వే ప్రతిపాదనలు పెడతామని తప్పకుండా కబ్జా దారుల నుండి విడిపిస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో గ్రామస్తులు బొక్క శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి, జగన్ రెడ్డి,నాగుల పాటి కృష్ణారెడ్డి,నాగుల పాటి రామ్ రెడ్డి,వెంకట్ రెడ్డి,క్రిష్ణ రెడ్డి,చేగురి మాధవ్ గౌడ్,చేగురి ప్రవీణ్ గౌడ్,మల్లారెడ్డి,రాజ శేఖర్ రెడ్డి,మహేందర్ రెడ్డి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పల్లె ప్రకృతి వనం మొక్కలు పెరికి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- మండల అభివృద్ధి అధికారి సంధ్యకు వినతిపత్రం అందజేత



**మొయినాబాద్ జనవరి 8 (ప్రజా జ్యోతి)**

మండలంలోని పెద్ద మంగళారం గ్రామ రెవెన్యూ పరిధిలోని పల్లె ప్రకృతి వనం, మొక్కలను పెరికివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చిన్న షాపూర్ గ్రామస్తులు మండల అభివృద్ధి అధికారి సంధ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాటిన మొక్కలు మరియు పల్లె ప్రకృతి వనాన్ని నగరానికి చెందిన కాసా ప్రీమియర్ బ్లాంక వెంచర్ నిర్వాహకులు దౌర్జన్యంగా మొక్కలను ధ్వంసం చేసి పల్లె ప్రకృతి వనాన్ని నెల మట్టం చేసేందుకు యత్నిస్తున్నారని , పలుమార్లు వారించినా ఖాతార్ చేయడం లేదని,తిరిగి బెదిరింపులకు దిగుతున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో గ్రామస్తులు బొక్క శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి, జగన్ రెడ్డి,క్రిష్ణ రెడ్డి,నాగుల పాటి క్రిష్ణ రెడ్డి,రామ్ రెడ్డి,బద్దం మహేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, క్రిష్ణ రెడ్డి,మహేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి, చేగురి మాధవ్ గౌడ్,ప్రవీణ్ గౌడ్,రవి కుమార్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా వ్యవసాయ అనుబంధ రుణాలకు పెద్దపీట

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు .



**సంగారెడ్డి,జనవరి 08 , ప్రజా జ్యోతి న్యూస్ :-**

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాల రైతులకు విరివిగా అందజేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సాంకేతిక కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సమావేశంలో మాట్లాడారు. ది డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్. ఉమ్మడి మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి పంట రుణాల జారీకి వివిధ వ్యవసాయ ఉద్యాన పంటలకు వాస్తవిక స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఫిక్స్ చేయడం , రికవరీ కి గడువు తేదీని ఖరారు చేయడం తదితర అంశాలను సమావేశంలో చర్చించారు. 2025-26 సంవత్సరానికి డెయిరీ, షీప్ పోల్ట్రీ రుణాల జారీకి వివిధ డెయిరీ, గొర్రెలు , పౌల్ట్రీ యూనిట్‌లకు ఫైనాన్స్ రికవరీకి గడువు తేదీని సమావేశంలో నిర్ణయించారు. సహకార బ్యాంకులు నూతన రుణాలు అందజేయాలని కమర్షియల్ బ్యాంకులతో పోటీపడి రైతులకు సేవలు అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా బ్యాంకు అధికారులకు విజ్ఞప్తి చేశారు. రైతుల నుండి రుణాలు ఇవ్వడంతో పాటు డిపాజిట్ల సేకరణ కూడా జరపాలన్నారు సహకార బ్యాంకుల ద్వారా రైతులకు గృహ నిర్మాణ రుణాలు ,లాంటి వినూత్న పథకాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో శ్రీనివాస్ ,ఎల్డిఎం గోపాల్ రెడ్డి , బ్యాంకు అధికారులు ,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

- ఈనెల 12 న ఆదివారం చిలుకూరు భ్రమరాంబ ఆలయ బోనాలు
- ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగేరి మల్లేష్

**మొయినాబాద్ జనవరి 8 (ప్రజా జ్యోతి)**



మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు గ్రామ రెవెన్యూలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈనెల 12న శ్రీ చిలుకూరు భ్రమరాంబ దేవాలయం నందు బోనాలు జరుపుకునే వాళ్లు జరుపుకోవాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగేరి మల్లేష్ తెలిపారు. ఆదివారం చిలుకూరు మల్లికార్జున స్వామికి. ఎల్లమ్మ తల్లికి బోనాలు భక్తులు సమర్పిస్తారు. మొయినాబాద్ మండల పరిధి పోలీస్ శాఖ అధికారులు కూడా ఎందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నారు. చిలుకూరు మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ ఈనెల ,12 వ తేదీన ఆదివారం బోనాలు జరుపుకోవడానికి. అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్టు బుధవారం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మల్లికార్జున స్వామి కి బోనాలు సమర్పించుకోవాలని ఆలియా కమిటీ అధ్యక్షులు సంగేరి మల్లేష్ తెలియజేశారు.

# సహకార బ్యాంకుకు "డివీఆర్" సహకారం సొంత నిధులతో బ్యాంకు భవన నిర్మాణం

**- అట్టహాసంగా ప్రారంభించిన స్పీకర్ మంత్రి ఎమ్మెల్యే**



**చేవెళ్ల జనవరి 08(ప్రజా జ్యోతి):** సొంత నిధులతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనాన్ని నిర్మించడం అభినందనీయమని రోడ్లభవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డిని అభినందించారు. భవన ప్రారంభోత్సవానికి వచ్చిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఎమ్మెల్యే పిఏసిఎస్ చైర్మన్ చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి సాధారణంగా ఆహ్వానం పలికారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం గోదాముకు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు సకాలంలో రుణాలు అందించడంతోపాటు సబ్సిడీ ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. గోదాము రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సొంత నిధులతో రైతుల పట్ల చిత్తశుద్ధి చూపిస్తూ 38 లక్షలతో సంఘం భవనం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. దాతలు శ్రీమతి దేవర సమత వెంకటరెడ్డిని స్పీకర్ మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ మాట్లాడుతూ.. నాకు రాజకీయ భవిష్యత్తును అందించిన పిఏసిఎస్ కు నూతన భవనాన్ని నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. నాకు అన్ని రకాలుగా అండగా ఉన్న చేవెళ్ల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, బలవంత్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్, డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, సర్దార్ నగర్ పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ఓబిసి మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మొయినాబాద్ మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, మర్పల్లి కృష్ణారెడ్డి, షాబాద్ దర్శన్, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, పిసిసి ప్రధాన కార్యదర్శి గౌరీ సతీష్, చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతా వెంకట్ రెడ్డి, మహిళా ప్రధాన కార్యదర్శి గోనే సరిత ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్ రెడ్డి, ముడిమ్యాల మాజీ ఎంపిటిసి స్వరూప, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గంగి యాదయ్య, మల్గారి మల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్లు, నరేందర్, జనార్దన్, మల్లేష్, సత్తయ్య, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, రామచంద్రయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మహిపాల్ యాదవ్, మండల అధ్యక్షుడు మల్గారి కార్తీక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ షాబాద్ మండల అధ్యక్షుడు సురేందర్, మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గణపురం తరుణ్, పాషా, సోషల్ మీడియా ఇంచార్జ్ మాణిక్యం, బురాన్ సురేష్, మండల కార్యదర్శి గోపాల్ యాదవ్, సాయి రెడ్డి, కన్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు పిఏసిఎస్ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

# గడ్డమల్లయ్యగుడలో హిమాచల్ ప్రదేశ్ బృంద పర్యటన



**- గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన**
**- అభివృద్ధి పనులు భేషుగ్గా ఉన్నాయన్న కార్సోగ్ బృందం**
**- గ్రామీణ అభివృద్ధిపై విస్తృత శిక్షణ కార్యక్రమం**
**- స్థానిక వనరులతో పర్యావరణ స్థిరత్వం స్వయం సమృద్ధి**
**- ఎంపీడీవో నరేందర్ రెడ్డి**

**యాచారం, జనవరి 08 (ప్రజాజ్యోతి):** పర్యావరణ సంరక్షణ, స్వయం సమృద్ధికై గ్రామాల్లో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు బేషుగ్గా ఉన్నాయని హిమాచల్ ప్రదేశ్ కార్సోగ్ బృందం స్పష్టం చేసింది. కార్సోగ్ బ్లాక్ పంచాయతీ ప్రజా ప్రతినిధులు అధికారులు బుధవారం గడ్డమల్లయ్యగూడలో రైతుల ప్రజలతో కలిసి సమావేశం నిర్వహించి గ్రామీణ ప్రాంతాలలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ సమావేశ మందిరంలో కార్సోగ్ బృందంతో గ్రామీణ అభివృద్ధి పై విస్తృత శిక్షణ నిర్వహించారు.ఎంపీడీవో నరేందర్ రెడ్డి మాట్లాడారు. పర్యావరణ స్థిరత్వం - స్వయం సమృద్ధిని ప్రోత్సహించేలా నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, కంపోస్ట్ క్రిమిటోరియం, ఇతర స్థానిక వనరులు ఎంతగానో దోహద పడుతున్నాయని అన్నారు. స్థానికంగా లభించే వనరులను ఉపయోగించి, పర్యావరణ స్థిరత్వం - స్వయం సమృద్ధిని ప్రోత్సహించేలా మౌలిక సదుపాయాల కల్పనపై బృందం దృష్టిసారించిందన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఉపాధిని పొందగలుగుతున్నారని మహిళా సంఘాల సహకారంతో మహిళలు వస్త్ర దుకాణాల వంటి స్వయం ఉపాధిని ఎంచుకుంటున్నారని తద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో మహిళా సంఘాలు కీలకపాత్ర వహిస్తున్నాయని అన్నారు. మండల పరిషత్ గ్రామీణ అభివృద్ధిలో ముఖ్య భూమిక ను పోషిస్తుందని ప్రభుత్వాల ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అమలు చేస్తున్న పథకాలను వివరించారు. మాజీ ప్రజా ప్రతినిధులు, కోఆర్డినేటర్ శశిరేఖ, సీనియర్ కన్సల్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ నాగలక్ష్మి , అరుణ్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆకస్మికంగా మరణించిన బాలుడి మృతదేహానికి శ్రద్ధాంజలి.

**- మాజీ ఎమ్మెల్యే. మహా రెడ్డి భూపాల్ రెడ్డి.**



**కల్హే ర్.8. జనవరి. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం కేంద్రంలోని ఖానాపూర్ (కే ) గ్రామానికి చెందిన నామ వెంకయ్య చిన్న కుమారుడు శివకుమార్ అకస్మాత్తుగా అంత చిక్కని వ్యాధితో మరణించాడు. మరణ వార్త విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి. మృతుని ఇంటికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా నిలబడతానని భరోసా ఇచ్చారు. మాజీ ఉపసర్పంచ్ ప్రభు, బీఆర్ఎస్ నాయకులు ఉప్పరి మోహన్, సాయిలు తదితరులు మాజీ ఎమ్మెల్యే వెంటా ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు

**- కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి, జనవరి 08 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. నియోజకవర్గం పరిధి ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ హెచ్పి రోడ్ కు చెందిన చుట్టూ గొల్ల హరినాథ్ బాబ్జి, అడ్వకేట్ రఘుపతి రెడ్డి, జీ ఝాన్సీ, కే అరుణ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సమక్షంలో బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ తరుపున స్వాగతం పలుకుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, మధు గౌడ్, అశోక్, వెంకటేష్ యాదవ్, మాధురి రాము, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ దిమ్మెను ధ్వంసం చేసి జెండాను ఎత్తుకెళ్లిన దుండగులను వెంటనే శిక్షించాలి

– కెపిహెచ్బి సిఐ కి ఫిర్యాదు చేసిన స్థానిక టీడీపీ నాయకులు...




**కూకట్ పల్లి, జనవరి 08 (ప్రజా జ్యోతి) :**

కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని కెపిహెచ్బి కాలనీ ధనలక్ష్మి సెంటర్ లో ఉన్న టిడిపి పార్టీ దిమ్మకు ఉన్న జెండా కర్రను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసి జెండా కర్రను ఎత్తుకొని వెళ్లారు. విషయం తెలిసిన వెంటనే టిడిపి స్థానిక నాయకులు అక్కడకు చేరుకొని దిమ్మ పరిసరాలను పరిశీలించారు. ఈ విషయమై కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ కి వెళ్లి సీఐ కి జరిగిన విషయం వివరించి ఫిర్యాదు చెయ్యడం చేశారు. వెంటనే సీఐ స్పందించి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని దుండగులకు తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి సుహాసిని, యువసేన అధ్యక్షులు హరి సురేష్ బాబు, మాజీ ఐటీడీపీ ఉపాదక్ష్యులు నిమ్మగడ్డ అరూప్, అట్లూరి దీపక్, సీనియర్ నాయకులు చందర్ రావు, కొడాలి రవి, చెరుకూరి రవి, సత్తార్, ఆలం శివ, వీరబాబు, కొల్లూరి శ్రీనివాస్, కోటేశ్వర రావు, వెంకట్, మొరంపూడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ లో స్థానిక సమస్యలపై పర్యటించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి...



**బాలానగర్, జనవరి 08 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని స్థానిక సమస్యలపై స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, అన్ని పార్టీల నాయకులు, ప్రజలు, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ తో కలిసి మేయర్ గద్వాల విజయలక్ష్మి బుధవారం ఉదయం పర్యటించారు. నాలలో పూడిక తీతను తీయకపోవడం వలన స్థానిక ప్రజలు నానారకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని, స్మశాన వాటికకు ఇరువైపులా గేట్లు కావాలని, నాలాపై బ్రిడ్జి, రిటైనింగ్ వాల్స్ స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలు మేయర్ దృష్టికి తీసుకువెళ్లారు. సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలను స్టాండింగ్ కమిటీ మెంబర్ బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తనకు ఎప్పటికప్పుడు వివరిస్తున్నారని తెలిపారు. స్థానిక సమస్యల ను ఒక్కొక్కటిగా త్వరితగతిన పూర్తి చేయిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మొత్తం 150 డివిజన్ లు ఉన్నాయని ప్రతిరోజు ఒక్కో డివిజన్ తిరుగుతూ ఆ డివిజన్లో ఉన్న స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ఘనంగా ట్రస్మా రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం

- బడ్జెట్ స్కూల్స్ కి బరోసా ఇచ్చిన మంత్రి తుమ్మల
- ట్రస్మా కు అండగా ఉండటం నా బాధ్యత
- ట్రాస్మా రాష్ట్ర కమిటీ కార్యవర్గం ప్రమాణ స్వీకారంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



**కుత్బుల్లాపూర్ జనవరి 8(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రాస్మా ) రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి, పెద్దపల్లి వికలాంగుల కో ఆపరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, కేజీ టు పీజీ కన్వీనర్ మువ్వ శ్రీనివాస్, టిపి జే ఏం ఏ వీరారెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కూకట్ పల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవరావు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు..ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో ట్రస్మా ముఖ్య సలహాదారుడిగా యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులుగా శివరాత్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా ఐ వి రమణారావు, కోశాధికారిగా ఎస్. జయసింహ గౌడ్ లు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ...బడ్జెట్ ప్రైవేటు పాఠశాలల సంఘం ఇంత బలంగా ఉన్నదంటేనే తమకు సమస్యలు ఉన్నట్లు అర్థం అవుతుందని, మీ బడ్జెట్ స్కూల్స్ సమస్యల పరిష్కారానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని బడ్జెట్ స్కూల్స్ కి బరోసానిచ్చారు. ట్రస్మా పుట్టింది ఖమ్మంలో అని గర్వంగా చెప్పుకుంటున్నానని, అందుకోసం ట్రస్మా కు వెన్ను దన్నుగా ఉండటం నా భాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం కు చెందిన దివంగత ట్రస్మా రాష్ట్ర అధికార ప్రతినిధి సూరపనేని శేషు కుమార్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేసుకున్నారు. తదనంతరం కొలను హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రయివేటు పాఠశాల సమస్యలు తనకు తెలుసునని తాను ఎల్లప్పుడూ ప్రయివేటు పాఠశాల యాజమాన్యలకు అండగా ఉంటానన్నారు. పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను ట్రాస్మా రాష్ట్ర కమిటీతో త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో రాపోలు విష్ణువర్ధన్ రావు వర్కింగ్ ప్రెసిడెంట్ టి వెంకటయ్య రాష్ట్ర సలహాదారులు, అల్లాజి సుధీర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు, బి రమణ రావు రాష్ట్ర సలహాదారులు, రాజేందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సురభి రవీందర్ రాష్ట్ర సలహాదారులు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వనజ అశోక్, రాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోసాని బాలరాజు, పి కిషన్ రావు స్టేట్ అసోసియేషన్ సలహాదారులు, కమతం ప్రకాష్ బాబు రాష్ట్ర సలహాదారు, అజయ్ రాష్ట్ర సలహాదారులు, , మోహన్ రాష్ట్ర సలహాదారులు, ఆదిలాబాద్ జిల్లా పవన్, బద్దం పురుషోత్తం రెడ్డి రాష్ట్ర సలహాదారులు నల్ల భాస్కర్ రెడ్డి రాష్ట్ర సలహాదారులు, ఖమ్మం ట్రస్మ అధ్యక్షులు కాంతారావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జే నాగరాజు, నిజాంబాద్ అధ్యక్షులు నిత్యానందం, నిర్మల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సిరిసిల్ల అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, వనపర్తి అధ్యక్షులు జావిద్, గద్వాల అధ్యక్షులు బాబు నాయుడు, వరంగల్ అధ్యక్షులు డాక్టర్ వీరస్వామి , రాష్ట్ర సలహాదారులు లింగ గౌడ్, సంగారెడ్డి అధ్యక్షులు వెంకటేష్, హైదరాబాద్ అధ్యక్షులు వీరేంద్రబాబు, మహబూబ్నగర్ జనరల్ సెక్రెటరీ ఆయుబ్, జనగాం జాన్ బన్నీ, రాష్ట్ర సలహాదారులు బీచుపల్లి,షాద్నగర్ జోసెఫ్, నాగర్ కర్నూల్ సీఎం రెడ్డి అచ్చంపేట మహేష్, కె శ్రీనివాసచారి కుత్బుల్లాపూర్ అధ్యక్షులు, జి తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి,కే నర్సిరెడ్డి ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద కుటుంబాలకు వరం మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి



**మోమిన్పేట జనవరి 8(ప్రజా జ్యోతి)**

మోమిన్ పేట మండల కేంద్రం లోగల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో లబ్ధి దారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యముతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ నిధి వారి కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకుంటుందని తెలియ జేశారు మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్ తో కలిసి 11 మంది లబ్ధిదారులకు రూ,, 474000 లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ మాట్లాడుతూ నిరు పెద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్ అన్నారు బుధవారం మోమిన్పేట్ మండల కేంద్రంలో సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మండల అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుభాష్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ వైస్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ బందయ్య సుభాష్ గౌడ్ ఏరాజ్ పాషా మహేందర్ చారి,సత్యనారాయణ గౌడ్ ఎజాజ్ పటేల్,రవి శ్రీశైలం వెంకట్ రెడ్డి,జనార్ధన్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు.

- మెనూ ప్రకారం భోజనం అందించాలి
- మండల విద్యాధికారితో కలిసి ఉర్దూ మీడియం లో మధ్యాహ్న భోజనం పరిశీలన
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన ఎంపీడీవో. ఎంఈఓ. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు.



మోమిన్ పెట్ జనవరి 8(ప్రజా జ్యోతి )

మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. మండలం కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓమల్లేశం తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని అన్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం బాగుందని, ప్రతీ రోజు ఇదే మాదిరిగా ఇవ్వాలన్నారు.పాఠశాల లో తరగతి గదులు. వంటగదిని మరుగుదొడ్లను. పరిశీలించి విద్యార్థుల తో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులకు సంబంధించిన మినీ గ్రాండ్ టెస్ట్‌లను ప్రతివారం నిర్వహించాలని అన్నారరూ. పాఠశాల పరిసరాల ప్రాంతాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు భోజనం చేసే ముందు భోజనం చేయాలని ఆమె అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉపాధ్యాయులు మా స్కూల్ ధరించి పాఠశాలకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాలో దోపిడీ దొంగల కదలికలు

-పోలీసులకు సవాలుగా మారిన వైనం
-ఒకే రోజు రెండు ప్రదేశాలలో దొంగతనాలు
-కర్ణాటక వాసులుగా అనుమానం!




తాండూర్ జనవరి 8 ప్రజా జ్యోతి:

తాండూరు మండలం కోనాపూర్ లో దొంగతనానికి పాల్పడిన వ్యక్తుల కదలికలు సీసీ కెమెరాలలో కనిపిస్తున్న వ్యక్తులపై పోలీస్ లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని రెండు పల్లె గ్రామాలలో దొంగలు పడి దోచుకుని పరారైనా ఘటనపై పోలీసులు పలు కోణాలలో దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇదిలా ఉండగా సిసి ఫుటేజీలను పరిశీలించిన పోలీసులకు ఓ ఐదు మంది అర్ధరాత్రి వేళ తాళాలు వేసిన ఇండ్ల వద్దకు చేరుకునే కదలికలను గుర్తించినట్లు ఫోటోలు వీడియోను కరన్ కోట్ పోలీసులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సై విఠల్ రెడ్డి మాట్లాడుతూ సంచార జీవనం సాగించే వ్యక్తులుగా అనుమానిస్తున్నట్లు చెప్పారు. అట్టి వ్యక్తుల కదలికలపై ప్రత్యేకంగా నిఘా పెట్టామని పేర్కొన్నారు. అలాగే గ్రామాలలో ఎక్కడైనా అనుమానితంగా కనిపిస్తే తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. దొంగతనానికి పాల్పడిన దోపిడీ దొంగలను గట్టి పరిస్థితులను వదిలి పెట్టే ప్రసక్తి లేదని గుర్తు చేశారు. త్వరలోనే నిందితులను కటకటాల వెనక్కి పంపిస్తామని పేర్కొన్నారు.

## బషీరాబాద్ మండల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా కొనిగేరి నరసింహులు ఎన్నిక



బషీరాబాద్ జనవరి 8 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో గురువారం రోజు ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో బషీరాబాద్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడిగా కొనిగేరి నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఎమ్మెస్పి జిల్లా ఉపాధ్యక్షులు బి కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో స్థానిక బషీరాబాద్ మండల కేంద్రంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ హాజరై మాట్లాడారు ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డప్పులు వేయి గొంతుకలచే మాదిగల మహా ప్రదర్శనను విజయవంతం చేయుటకు మాదిగ మాదిగ ఉపకులాల మరియు డప్పు కళాకారులు కవులు రచయితలు అందరిని ఏకం చేసి ఫిబ్రవరి 7న జరగబోయే మహా ప్రజల ప్రదర్శనను విజయవంతం చేయుటలో బషీరాబాద్ మండలము భాగస్వామ్యం కావాలని దానికి అనుగుణంగా కమిటీలు నిర్మాణం జరగాలని సూచనలు చేస్తూ ఈరోజు మండల కమిటీగా ఏకగ్రీవంగా వేసుకోవడం జరిగింది మండల అధ్యక్షునిగా కే నర్సింహులు మరియు అధికార ప్రతినిధిగా సునీల్ ప్రధాన కార్యదర్శిగా బసప్ప ఉపాధ్యక్షులుగా సంతోష్ మరియు బీమప్ప కార్యదర్శిగా శ్యామ్ మరియు సుభాష్ రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది జరిగింది ఈ సందర్భంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొనిగేరి నరసింహులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాదిగ సోదరులకు మరియు జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు ఈ పదవిని అప్పజెప్పినందుకు మండలంలో మాదిగ సోదరులందరికీ నా వంతు సహకారాలు ఎప్పుడు ఉంటాయని పేర్కొన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు వేయ్యి గొంతుకలచే మాదిగ మహా ప్రదర్శన విజయవంతం చేయాలని బషీరాబాద్ మండల మాదిగ సోదరులను కోరడమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు మాదిగ ఎమ్మెస్ పి జిల్లా కార్యదర్శి మహేందర్ మాదిగ ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ తాండూరు మండల అధ్యక్షులు జగదీష్ మాదిగ పరుశురాం మాదిగ శ్రీనివాస్ మాదిగ నరసింహులు నరేష్ అంజిలప్పమాదిగ గోపాల్ మాదిగ, నర్సింలు,నర్సింలు మాదిగ, మంజునాథ్ మాదిగ, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాదిగ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి మానవత్వం చాటిన వైభవ్ రెడ్డి



చేవెళ్ల జనవరి 08(ప్రజా జ్యోతి):

ప్రాణాపాయ స్థితిలో ఉన్న అర్ధ ప్రభాకర్ రెడ్డికి బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి రక్తదానం చేసి ఆపద్బాంధవుడు అయ్యాడు. మంగళవారం చేవెళ్ల మండలం కేసారం గేటు వద్ద ఆటో యాక్సిడెంట్ లో గాయపడిన చనువెల్లి గ్రామానికి చెందిన అర్ధ ప్రభాకర్ రెడ్డిని నగరంలోని కాంటినెంట్ హాస్పిటల్లో చేర్పించారు. బి పాజిటివ్ బ్లడ్ అవసరం ఉండడంతో సామాజిక మాధ్యమాలలో వారి సమీప బంధువులు పెట్టడంతో చేవెళ్ల బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవరెడ్డి స్పందించి కాంటినెంటల్ హాస్పిటల్ కి వెళ్లి ప్రాణాపాయ స్థితిలో ఉన్న అర్ధ శేఖర్ రెడ్డికి రక్తదానం చేశారు. అనంతరం వైభవ్ రెడ్డి డాక్టర్లను సంప్రదించి పేషెంట్ కు కావలసినటువంటి చికిత్సను అందజేయాలని డాక్టర్లను కోరారు. బ్లడ్ డొనేట్ చేసిన వైభవ రెడ్డికి అర్ధ ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు.

- ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు.



కల్హే ర్.8. జనవరి. ప్రజా జ్యోతి.

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హే ర్ జాతీయ రహదారి 161 బాచిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దిల్సుఖ్నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు. హైదరాబాద్ వైపు వెళుతున్న బస్సును ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం. ద్విచక్ర వాహనదారుడు కి తీవ్ర గాయాలు. కల్హే ర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం. ర్యాల మడుగు గ్రామానికి చెందిన కమ్మరి పండరి వయసు( 23 ) స్వంత పనుల కొరకు ఇంటి నుంచి రామ్ రెడ్డి పేటకు వెళ్తున్న సందర్భంలో బాచుపల్లి వద్ద బస్సు ప్రమాదం జరిగింది. సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు. తీవ్రంగా గాయపడిన ద్విచక్ర వాహనదారునికి నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించడం జరిగింది.కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి జరిగిన కారణాలు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## ఉపాధ్యాయుల టి యు టి ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



మోమిన్ పెట్ జనవరి 8 (ప్రజా జ్యోతి )

ఉపాధ్యాయుల టి యు టి ఎఫ్ క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగిందని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు బుధవారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో టి యు టి ఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపాఠశాలలో ఉపాధ్యాయులు క్రమశిక్షణతో మెలగాలని వారు సూచించారు విద్యార్థులను అనుసంధానం చేసుకొని వారికి సరైన విద్య నేర్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాష్ట్ర కార్యదర్శి దేవనాయక్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జంప్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ ఎంఈఓ బి మల్లేశం మండల అధ్యక్షులు విజయకుమార్ మర్పల్లి మండల టి యు టి ఎఫ్ అధ్యక్షులు కార్యదర్శులు శమంత సంధ్య శైలజ గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక ను పరిశీలించిన ఏఈ యశ్వంత్

**- ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపిన సిద్ధార్థ మదనే**



బషీరాబాద్ జనవరి 8 ప్రజా జ్యోతి

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రానికి సంబంధించిన స్మశానవాటిక అసంపూర్తిగా ఉన్నందుకు స్థానిక నాయకులు సిద్ధార్థ్ మడినే, తదితర నాయకులు తాండూరు శాసనసభ్యులు బి మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెల్లాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులకు మరియు బషీరాబాద్ ఎంపీడీఓ తో మాట్లాడి అక్కడి వెళ్లి పరిశీలించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీచేశారు. దీంతో బుధవారం రోజు పంచాయతీ రాజ్ శాఖ ఏ ఈ యస్వంత్ అసంపూర్తిగా ఉన్న శ్మశానవాటిక ను పరిశీలించి పై అధికారులకు నివేదిక సమర్పించి వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులో తెస్తామని తెలిపారు. దీంతో మాజీ వార్డు సభ్యులు సిద్ధార్థ మదినే శాసనసభ్యులు మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**-అట్టహాసంగా ప్రారంభమైన ఎమ్మెల్యే బియంఆర్ కప్ క్రీడా పోటీలు**

**-పల్లె స్థాయి నుండి ప్రపంచ స్థాయికి ఎదగాలి**

**-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



తాండూర్ జనవరి 8 ప్రజా జ్యోతి:

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ శివారులోని గౌతమి మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఎమ్మెల్యే బీఎంర్ కప్ -2025 టోర్నమెంట్ పోటీలను తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థుల ప్రతిభను గుర్తించాలనే ముఖ్య ఉద్దేశంతో తాండూర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులను ఒకే వేదికపై తీసుకొచ్చి క్రీడలపై ఉన్న ఆసక్తిని వెలికి తీయడం కోసం ఎమ్మెల్యే బీఎంర్ కప్ -2025 ను నిర్వహించడం జరిగిందని చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సుమారు 50 పాఠశాల నుంచి 191 టీంలలో 2,100 మంది విద్యార్థులు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా జనాభా కల్గిన దేశాలలో భారత్ ముందు వరుసలో ఉంటే అందులో ప్రముఖ రాష్ట్రాల్లో తెలంగాణ ఒక్కటన్నారు. నేటి విద్యార్థుల చేతుల్లోనే రాష్ట్ర సంపద దాగి ఉందని భావిస్తున్నామన్నారు. విద్యార్థుల కోసం చేసే ప్రతి పైసా రేపటి తరానికి పెట్టుబడి లాంటిదనే దేశం తోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా వేదికలపై ప్రస్తావించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఐటీ, ఫార్మా, రియల్ ఎస్టేట్,కృత్రిమ మేధస్సు బయో టెక్నాలజీ ఇలా ఏ రంగమైన రోజురోజుకు అభివృద్ధిలో ముందు వరుసలో ఉంటే, పదేళ్ల తెలంగాణ రాష్ట్రంలో క్రీడా రంగం పూర్తిగా నిర్వీరామంగా తయారైందని ఆవేదన వ్యక్తపరిచారు. నేను తాండూర్ ఎమ్మెల్యేగా గెల్చిన తర్వాత కూడా గ్రామాలలో పర్యటిస్తున్నపుడు చాలా మంది విద్యార్థులు క్రీడల్లో విశేషమైన ప్రతిభా కనబరిచే నైపుణ్యం ఉన్న వారికి సరైన ప్రోత్సహం లేదని చాలా సందర్భాల్లో గమనించాన్నారు. పల్లె నుంచి ప్రపంచ స్థాయికి అనే నినాదంతో గత మాసంలో సీయం కఫ్ దిగ్విజయంగా మనం నిర్వహించుకున్నామన్నారు. అదే స్పూర్తితో అదే ఉత్సాహంతో మన తాండూరులోని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలనే , ముఖ్య ఉద్దేశంతో కొంత మంది క్రీడా అభిమానులు, వ్యాయామ ఉపాధ్యాయుల సూచనలతో నియోజకవర్గ స్థాయి బీఎంర్ ఎమ్మెల్యే కప్ 2025 పోటీలను నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందులో కూడా మన సాంప్రదాయ క్రీడాలు అయిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్ కు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఈ టోర్నమెంట్ ద్వారా ఆటలు ఆడటం మాత్రమే కాదు విద్యార్థుల్లో కొత్త కొత్త పరిచయాలు ఏర్పడి స్నేహ భావం పెరుగుతుందన్నారు. ఆటల్లో గెలుపు, ఓటమి అనేది సర్వసాధారణమని , క్రీడాకారులు లక్ష్య సాధన కోసం చేసే ప్రయత్నమే ముఖ్యమైనదని చెప్పారు. క్రీడలు ఆడటం వల్ల విద్యార్థులకు భౌతిక ప్రయోజనాలతో పాటు,సంతోషకరమైన మరియు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడంలో క్రీడాలు దోహదపడుతాయన్నారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు

**- దుబ్బాక ఎస్ ఐ గంగరాజు**



దుబ్బాక,ప్రజా జ్యోతి

దుబ్బాక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలకు మహిళ రక్షణకు ఉన్న చట్టాల గురించి షీ టీమ్స్ ద్వారా ఎలా రక్షణ పొందవచ్చు అనే అంశాల గురించి ర్యాగింగ్, ఇవి టీజింగ్, ఫోక్స్, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్,ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, గుడ్ టచ్, బాడ్ టచ్ , అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది అని అన్నారు, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత.చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువు పై దృష్టి పెట్టాలని తెలిపారు, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల పై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా మహిళలను వేధించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేయాలని సూచించారు. కాల్ చేసిన వారి పేర్లు వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్పెషల్ ఆఫీసర్ స్వాతి, ఉపాధ్యాయులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళ కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# బేషరతుగా క్షమాపణ చెప్పాలి సాదుల.పవన్ కుమార్.



నంగునూరు (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ అధినేత, ఎంపీ ప్రియాంక గాంధీ పై బిజెపి నేత రమేష్ బీదూరి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను నంగునూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మండలం మాజీ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ లు మాట్లాడుతూ.. బిజెపి నేత రమేష్ బేదూరి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలు మహిళ లోకాన్ని అవమానించినట్లేనని, వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అవమానకర వ్యాఖ్యలు వెంటనే వెనక తీసుకోవాలని అన్నారు. రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా ఎన్నో సేవలు దేశ ప్రజలకు అందజేశారని, ఇలాంటి గొప్ప కుటుంబంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.సోనియా గాంధీ కుటుంబాన్ని విమర్శించే నైతిక హక్కు ఎవ్వరికీ లేదని, దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబసభ్యులపై విమర్శలు చేసిన చూస్తూ ఊరుకోమన్నారు. అత్యధిక మెజారిటీతో ఎంపీ గా గెలిచి, తొలిసారిగా పార్లమెంటులో అడుగు పెట్టిన ప్రియాంక గాంధీకి బీజేపీ నేత క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బడే అశోక్, బడుగు సదానందం, సిర్రం.రాజు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి

**రాయపోల్ జనవరి 8 ప్రజా జ్యోతి**

ఇటీవల కాలంలో సైబర్ నేరాలు విస్తృతంగా జరుగుతున్నాయని పోలీసులు అధికారులు పేర్లు చెప్పి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని సైబర్ నేరాల పట్ల ప్రజలు విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ జాగృకత దినోత్సవం సందర్భంగా సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలలో భాగంగా డిజిటల్ అరెస్ట్ అనే విధానం లేదని, ఎవరైనా ఫోన్ ద్వారా గానీ, వీడియో కాల్ ద్వారా గానీ తాము పోలీస్, సిబిఐ లేదా ఇతర అధికారులం లేదా న్యాయమూర్తులమని పరిచయం చేసుకుని, మీపై కేస్ నమోదు అయింది ఆ కేస్ లో మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నామని భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని అటువంటి కాల్స్ ఎవరికైనా వస్తే ప్రజలు ఎవరు భయపడకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎవరికీ ఆన్లైన్లో కానీ, మరే ఇతర మార్గాల ద్వారాగానీ డబ్బులు పంపించి మోసపోవద్దన్నారు. అలాంటి ఫోన్ కాల్స్ వస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, ఇరుగుపొరుగు వారికి డిజిటల్ అరెస్ట్ పట్ల అవగాహన



కల్పించాలని సూచించారు. అంతే కాకుండా లోన్ యాప్స్, సోషల్ మీడియా, ఆన్లైన్ షాపింగ్ తదితర ఇంటర్నెట్ తో సంబంధం కలిగిన విషయాలలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత ఇతర చెడు వ్యసనాలకు పట్ల ఆకర్షితులు కావద్దని, ఏకాగ్రత తో చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యా యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముప్పారం గ్రామం లో జాతీయ టి.బి సభ్యుల బృందం పర్యటన

- జిల్లాలో టీ.బి నియంత్రణకు పటిష్ట చర్యలు
- ప్రజారోగ్యంపై వైద్య ఆరోగ్య శాఖ తీసుకున్న చర్యలు హర్షనీయం
- టీ.బి సభ్యుల బృందం కి తాబు

**అల్లాదుర్గం జనవరి 08 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం మండలం ముప్పారం గ్రామంలో జరుగుతున్న నిక్షయ్ శిబిర్ను జాతీయ టీ.బి సభ్యుల బృందం బుధవారం పరిశీలించారు. బుధవారం అల్లాదుర్గ్ మండలం ముప్పారం గ్రామంలో జరుగుతున్న నిక్షయ్ శిబిర్ను జాతీయ టీ.బి సభ్యుల బృందం సందర్శించారు. గ్రామంలో పర్యటించి ప్రజలను టీ.బి పై అవగాహన నను పరిశీలించారు .సందర్భంగా అల్లాదుర్గం మండలం ముప్పారం గ్రామంలో నిర్వహిస్తున్న శిబిరం నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ తో కలిసి జిల్లా కలెక్టర్ గారితో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో టీ.బి నియంత్రణకు విశేష కృషి చేస్తున్నట్లు, అదేవిధంగా ప్రజా ఆరోగ్యపరిరక్షణ ధ్యేయంగా డెంగ్యూ మలేరియా నివారణకు ఆరోగ్య



శాఖ యంత్రాంగం పగడ్బందీగా చర్యలు తీసుకుంటుందని క్షేత్రస్థాయిలో డెంగ్యూ మలేరియా నివారణకు ఫ్రైడే -డ్రైడే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పరిసరాల పరిశుభ్రత పై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. అనంతరం జాతీయ టీ.బి సభ్యుల బృందం మెదక్ జిల్లా ఆస్పత్రిలో టీ.బీ నాట్ సెంటర్ ను పరిశీలించారు జాతీయ టీ.బి బృందంలో డాక్టర్ సంజీవ్ చౌహాన్, అభిషేక్, విష్ణు రాజేశ్వరి, జిల్లా టీ.బి అధికారి నవీన్ కుమార్, అల్లాదుర్గ్ వైద్యాధికారిని సారిక తదితరులు పాల్గొన్నారు.

# సృష్టి యందు అణువణువునా భగవంతుడు నిండి ఉంటాడు.

- రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి

**అల్లాదుర్గం జనవరి 08 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం.. భగవంతుడు సృష్టించిన సృష్టి యందు పరమాత్మ అణువణువునా నిండి ఉంటాడని.. రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవ నంద సరస్వతి ప్రవచించారు. అల్లాదుర్గంలోని ప్రసిద్ధ పురాతన దేవాలయమైన వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పురోహితులు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి సుదర్శన హెూమం, అభిషేకం సుప్రభాత సేవ, పుణ్యవచనం, కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులలో ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విగ్రహ రూపంలో దేవాలయాల్లో పెట్టి దేవుని కొలుస్తూ పరమాత్మ అనుగ్రహాన్ని పొందుతున్నామన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన శ్రీ మహా విష్ణు యోగానిద్ర నుండి మేల్కొని ఉంటాడని ఆ సమయం యందు దేవతలందరూ ఆశ్రమ నారాయణుని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుంటారని అందుకే ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం ఎంతో పుణ్యమని భక్తులకు సూచించారు.

### స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎంపీ బీబీ పాటిల్

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలకు జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ హాజరై వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. సందర్భంగా పురోహితులు ప్రవీణ్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ బి బి పాటిల్ ను జ్ఞాపకతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ హాస్టల్ ని సందర్శించిన తాశీల్దార్ వెంకటేష్



**బషీరాబాద్ జనవరి 8 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలంలో గురువారం రోజు తాసిల్దార్ వెంకటేష్ బషీరాబాద్ గర్ల్స్ హాస్టల్ ను కాసింపూర్ గ్రామం లో అంగన్వాడి సెంటర్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంలో తాసిల్దార్ మాట్లాడు తూ అంగన్వాడి సెంటర్లో చిన్న పిల్లలకు పౌష్టికారాన్ని అందించా లని సూచించారు విద్యార్థులకు వండించే భోజనం మెనూ ప్రకారంగా ఉండాలని అన్నారు. బీసీ గర్ల్స్ హాస్టల్లో పలు రికార్డులను పరిశీలించి వంట గదులను బాత్రూం టాయిలెట్స్ నీట్ గా ఉన్నాయా లేదని పరిశీలించడం జరిగింది.

# ఆజాద్ డిఫెన్స్ అకాడమీ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ రఘుపతి

**రాయపోల్ జనవరి 8 ప్రజా జ్యోతి**



రాయపోల్ మండల ఎస్ఐ విక్కుర్తి రఘుపతి చేతుల మీదగా ఆజాద్ డిఫెన్స్ అకాడమీ 2025 నూతన క్యాలెండర్ బుధవారం రాయపోల్ పోలీస్ స్టేషన్ లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రఘుపతి మాట్లాడుతూ యువత మద్యం, డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. దేశ సేవకు యువత నడుంబించాలని పోలీస్, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, డిఫెన్స్ వంటి రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిలో ఉద్యోగం సాధించి దేశానికి సేవ చేయాలని సూచించారు. డిఫెన్స్, ఆర్మీ రంగాలలో ఈ ప్రాంతం నుంచి ఎక్కువ మంది జాయిన్ అయ్యేటట్లు కృషి చేసి సంస్థను ఉన్నంత శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ నీల చంద్రం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్యాలెండర్ల పంపిణీ




**చేర్యాల , జనవరి 08 (ప్రజాజ్యోతి):**

చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి MPPS ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులకు నాగపురి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బోకూరి బాల్ రెడ్డి విద్యార్థులకు విద్యార్థి వ్యక్తిగత ఫోటోలు ప్రచురించిన క్యాలెండర్లు, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమం అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ బాల్‌రెడ్డి ని అభినందించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు అయిల్ రెడ్డి, ఈగ ఆంజనేయులు, కర్రో ల్ల విజయ్ కుమార్ మరియు అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు.

## దుబ్బాక బాలాజీ దేవాలయంకు భద్రాచల ముక్కోటి ఏకాదశి ఆహ్వాన పత్రిక

**-అందజేసిన సంస్థ అధ్యక్షులు: రామకోటి రామరాజు**



రాయపోల్ జనవరి 8 ప్రజా జ్యోతి

భద్రాచల దేవస్థాన ముక్కోటి ఏకాదశి ప్రత్యేక ఆహ్వాన పత్రికను బుధవారం నాడు దుబ్బాకలో ప్రసిద్ధి చెందిన శ్రీ బాలాజీ దేవాలయం (మరో చిన్న తిరుపతి) కమిటీ వారికి శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయం సేవలు అమోఘం అని కొనియాడారు. మా సేవలను గుర్తుంచి భద్రాచల ఆహ్వానం అందడం మా అదృష్టం అని దేవాలయం కమిటీ వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వడ్లకొండ శ్రీధర్, వైస్ చైర్మన్ చింత నాగేందర్, ప్రధాన కార్యదర్శి చింత రాజు, ప్రధానర్చకులు ఆచ్చి లక్ష్మీనర్సింహా ఆచార్య పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు రాయపోల్ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థిని ఎన్నిక

రాయపోల్ జనవరి 8 ప్రజా జ్యోతి



తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కీర్తన ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పిటి గోవర్ధన్ రెడ్డిలు కీర్తన ప్రతిభను రాష్ట్ర స్థాయిలో చూపించాలని వారు అన్నారు. ఈ నెల 9 నుంచి 11 వరకు వరంగల్ లో నిర్వహించె 57 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ ఖో ఖో పోటీలలో పాల్గొంటుందని పాఠశాల పిడి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు మరియు ఉపాధ్యాయులు అభినందిచారు.

## బాధిత కుటుంబానికి మహేష్ గుప్త ఆర్థిక సహాయం

శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 08:



అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందిన బాధిత కుటుంబా నికి ఆర్థిక సాయం అంద జేసిన శివ్వంపేట తాజా మాజీ జడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్తా ఉదార స్వభావం ఇది,వివరాల్లోకి వెళితే నర్సాపూర్ మండలం రుస్తుంపేట గ్రామానికి చెందిన గుర్రాల మల్లేశం అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడం జరిగింది,ఈ విషయాన్ని అక్కడి గ్రామం ప్రజల ద్వారా తెలుసుకొని తన వంతు సహాయంగా బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మహేష్ గుప్తకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో కొత్తపేట బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సారా శేఖర్ గౌడ్,అంతారం శేఖర్ తదితరులు ఉన్నారు,

## మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే తీసుకుంటున్న చర్యలు హర్షనీయం

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి )



జిల్లా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటులో స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు కృషి మరువ లేనిదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో మహిళలందరికీ సభ్యులు జిల్లా కలెక్టర్ ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధిలో విశేష కృషి చేస్తున్నారని మెడికల్ కళాశాలలో మున్సిపల్ కౌన్సిల్ మెదక్ అధ్వర్యంలో మెడికల్ కాలేజి నందు మహిళా సంఘాల ద్వారా సరస్వతి స్లమ్ సమాఖ్య అద్వర్యంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయడంలో శాసన సభ్యులు కృషి మరువలేనిది అన్నారు. శాసనసభ్యుల ఆధ్వర్యంలో క్యాంటీన్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. దానికి సంభంధించిన ఆర్డర్ కాపీ మహిళా ఈ సంఘ సభ్యులకు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సరస్వతి స్లమ్ సమాఖ్య అధ్యక్షులు, క్యాంటిన్ సభ్యులు శ్రీమతి పి.అనిత, ఎ. సంధ్యారాణి, అమీన బేగం, జి. ఉద్వీత, శాఫియా బేగం, పి.డి. మెప్మా శ్రీమతి ఇందిరా టి.యం.సి. శ్రీమతి జి. సునిత మరియు కమ్యూనిటీ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి ఎస్సై మమ్మద్ గౌస్

కొల్చారం (ప్రజాజ్యోతి )



రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో స్థానిక ఎస్సై మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలను కళాబృందం చే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు మార్గాన ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని రోడ్డు రవాణా నియమాలను పాటిస్తూ వెళ్లడం వల్ల రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని డిజిటల్ అరెస్ట్ అధికారులమంటూ ఫోన్ చేసి మీ అకౌంట్ కు డబ్బులు బదిలీ అయ్యాయని సైబర్ క్రైమ్ నేరగాలు మోసపూరిత నంబర్ల నుంచి ఫోన్లు వస్తాయని వాటికి స్పందించరాదని బ్యాంక్ అకౌంట్ కు సంబంధించిన వివరాలను తెలియపరచరాదని ముఖ్యంగా ఫోన్ కు వచ్చి ఓటీపీని కూడా చెప్పవద్దని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం కళాబృందం ద్వారా డిజిటల్ అరెస్ట్, సైబర్ క్రైమ్, రోడ్డు భద్రతపై పాటల రూపంలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, కళాబృందం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొల్చారం (ప్రజాజ్యోతి )



మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన సందర్భంగా బుధవారం కాళ్ళకల్ లోని బంగారమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రచార రథం పై ఉన్న మాజీ ఎమ్మెల్యే హనుమంతరావును నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ సమక్షంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. తదనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షంతో మెదక్ జిల్లా ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు.రాబోవు కాలంలో మెదక్ జిల్లాకు మరింత సేవ చేసి అందరి మనసులో హనుమంతరావు ఉండాలని భగవంతుని వేడుకున్నారు. కొల్చారం మండలం పై ప్రత్యేక శ్రద్ధ వహించి మండల అభివృద్ధికి తనవంతు కృషి చేయాలని కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మారెల్లి అనిల్ కుమార్ నర్సాపూర్ మండల బీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**– బి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిలివేరి వీరేశం**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 08:**

చాలీచాలని వేతనాలతో కాలం వెలదీస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని, ఇప్పటివరకు వారికి రావాల్సిన వేతనాలను ప్రభుత్వం ప్రభుత్వం వెంటనే విడుదల చేయాల్సిన అవసరం ఉందని బి. ఆర్. టి. యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిలివేరి వీరేశం డిమాండ్ చేశారు.బుధవారం నాడు ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ఇంకా నాలుగు నెలల వేతనాలు రావాల్సిన అవసరం ఉంది అని వారు గుర్తు చేశారు, అన్ని గ్రామాలను పరిశు భ్రంగా ఉంచడంలో గ్రామ పంచాయతీ కార్మికులే ముఖ్యపాత్ర పోషిస్తున్నారని ఈ విషయాన్ని అధికార యంత్రాంగం కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని చిలివేరి వీరేశం అన్నారు. కుటుంబాలను పోషించలేక పంచాయతీ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆయన అన్నారు.రాష్ట్రంలోని ప్రజలందరూ సంక్రాంతి పండుగ జరుపుకోవడానికి సిద్ధమవుతున్న వేళ గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చాలా రాకపోవడం బాధాకరమని ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు రావాల్సిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరారు,అదేవిధంగా వారికి ప్రతినెల క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

# మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలి

**– సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి.**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 08**

శివ్వంపేట గ్రామ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని,మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి అన్నారు. పంచాయితీ సిబ్బందికి గత 5,6 నెలల వేతనాలు చెల్లించాలని తమ డిమాండ్లు నేరవేర్చాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి అన్నారు,వారు మాట్లాడుతూ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని,51వ నెంబర్ జీవోను సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని,కేటగిరీల వారీగా వేతనాలను పెంచాలని,కారోబార్,బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని,బకాయి వేతనాల చెల్లింపులలో జరుగుతున్న జాప్యంపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అనేక రూపాల్లో ఉద్యమాలు చేసి టోకేన్ సమ్మెకు దిగామని తెలిపారు.ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేని యెడల జనవరి10వ తేదీ తర్వాత ఎపుడైనా నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.గ్రామ శుభ్రతతో పాటు ప్రభుత్వ అనేక పథకాలను గ్రామపంచాయతీ కార్మికులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని గత 5,6 నెలల నుండి వేతనాలు లేక కుటుంబ పోషణ భారమైందని అన్నారు.వేతనాలు లేక దసరా, దీపావళి పండుగలు జరుపుకోలేని పరిస్థితి ఏర్పడిందని రాబోయే సంక్రాంతి నాటికైనా పెండింగ్లో వేతనాలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల మండల కార్యదర్శి శంకర్ బాలకృష్ణ,వసంత,స్వామి,అశోక్, వీరస్వామి, సిద్ధమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు .

# అంతర్గామలో 31వ అఖండ హరినామ సప్త కార్యక్రమం

**సిర్గాపూర్ జనవరి 08 (ప్రజాజ్యోతి):**



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని అంతర్గామలో పీఠాధిపతి శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ గారి ఆధ్వర్యంలో 30 సంవత్సరాల నుండి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సంవత్సరం 31వ సప్త కార్యక్రమం శ్రీ సంతు తుకారం మహారాజ్ జన్మస్థలంలోని మహారాష్ట్రలోని దేహు బందార డోంగ్రా శ్రీ అఖండ హరినామ సప్త కార్యక్రమం ఏడు రోజుల నుంచి రంగ వైభవంగా కొనసాగుతుంది ఈరోజు కాలా కీర్తన సేవా ముగింపు కార్యక్రమం శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ నిర్వహించడం జరిగింది. ఈ కీర్తన కార్యక్రమంలో భక్తుల ఉద్దేశించి ప్రేమతో ఏమైనా జయించవచ్చని ప్రేమ అనురాగాలతో ఉంటే మానవుడు సంతోషంగా జీవిస్తాడని చెప్పడం జరిగింది. ఆధ్యాత్మికతో మనిషి యొక్క మనుగడ మారుతుందని ఆధ్యాత్మిక చింతన భక్తులు చేయాలని సూచించడం జరిగింది. అదేవిధంగా శ్రీ కరణ్ మహారాజ్ గారిని కడ పల్ మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి మహారాజ్ కు సన్మానం చేయడం జరిగింది. మహా రాజ్ కూడా యాదవ్ రెడ్డికి పూలమాల వేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ ప్రాంతాల నుండి భక్తులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. గురువర్యులు శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ఈ సప్త కార్యక్రమం 30 సంవత్సరాలు కంప్లీట్ చేసుకుని విజయవంతంగా 31 సంవత్సరం చేసుకున్నందుకు మాకు సంతోషంగా ఉందని ఇలాంటి సంతు మహాత్ములు జన్మించిన స్థలంలో మాకు ఈ సప్త కార్యక్రమం నిర్వహించడం దొరకడం మా పూర్వ సుకృతమని చెప్పడం జరిగింది శ్రీ కరణ్ భారతి మహారాజ్ ట్రస్ట్ నిర్వాహకులు భక్తులకు ధన్యవాదములు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనంద్ మహారాజ్ అవధూత్ మహారాజ్ జ్ఞానేశ్వర్ మహారాజ్ కడ్పల్ మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి, మాజీ జడ్పిటిసి రవీందర్ నాయక్, అవుటి సంజీవులు, ట్రస్ట్ సభ్యులు, రాజకీయ నాయకులు, భక్త బృందం పాల్గొనడం జరిగింది.

## బంగారమ్మ దేవాలయంలో ఘనంగా మైనంపల్లి జన్మదిన వేడుకలు

**–శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించిన కొడకంచి శ్రీనివాస్ గౌడ్,**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 08**

మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు ముందస్తు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు,మనోహరాబాద్ జాతీయ రహదారి పక్కనే ఉన్న బంగారమ్మ దేవాలయంలో బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు,డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, మనోహరాబాద్ మాజీ సర్పంచ్ చిట్కుల మైపాల్ రెడ్డి రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మైనంపల్లిని ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది,శివ్వంపేట నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు మైనంపల్లి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్నె నర్సింలు,జంగం వెంకటేష్,బోళ్ల చిన్న బిక్షపతి,కొడకంచి శివప్రసాద్ గౌడ్(నాని), అమిద్,తదితరులు పాల్గొని

## చైనా మాంజను అమ్మినట్లయితే కఠిన చర్యలు: ఎస్సై వెంకట్ రెడ్డి



**సిర్గాపూర్ జులై 08(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని కిరాణా దుకాణల్లో ఎస్సై వెంకట్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి దుకాణ దారులకు విజ్ఞప్తి ఏమనగా జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 సెక్షన్ 5 ప్రకారం చైనా మాంజాను నిషేధించడం జరిగింది. గాలి పటాలు ఎగరడం కోసం వినియోగించే గాజు పూత పూసిన నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని, అదేవిధంగా చైనా మంజను అమ్మినచో ఈ చట్టం ప్రకారం ఐదు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుంది. అంతేకాకుండా వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ప్రకారం సెక్షన్ 51 ప్రకారం ఏడు సంవత్సరాల జైలు శిక్ష, పదివేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అలాగే మండల కేంద్రంలో, మండల పరిధిలో ఏ షాప్ లో నైనా చైనా మంజను ఎవరు కూడా అమ్మకూడదన్నారు. ఒకవేళ చైనా మాంజాను నిల్వచేసిన, రవాణా చేసిన పోలీస్ వారికి తెలియ పరచగలరని ఎస్సై వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయనతో పాటు సిబ్బంది సీతారామ్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మంచి ఫలితాలను సాధించేందుకు కృషి చేయాలి

**– ప్రధానోపాధ్యాయుల సమావేశంలో యంఈఓ గోపాల్**



**పరిగి, జనవరి 08 (ప్రజాజ్యోతి):**

విద్యార్థుల అపార్ ఐడి (ఏపిఎఎఆర్ ఐడి) జనరేషన్ చేయుటకు హెడ్ మాస్టర్ లకు ట్రైనింగ్ కొరకు పరిగి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్స్ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాల, మోడల్ స్కూల్స్, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రిన్సిపల్ లకు జిల్లా పరిషత్ నెంబర్ వన్ పరిగి పాఠశాలలో మండల విద్యాధికారి గోపాల్ సమావేశము నిర్వహించారు. పదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేటు రెసిడెన్షియల్ కేజీబీవీ మోడల్ స్కూల్స్ అన్ని పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు కచ్చితంగా నిర్వహించి మంచి ఫలితాలను తీసుకువచ్చే విధంగా ఉపాధ్యాయులంతా కృషి చేయాలని అలాగే ప్రైవేట్ పాఠశాలలను కూడా విద్యార్థుల అపార్ ఐడి జనరేషన్ కొరకు వారికి ట్రైనింగ్ ఇచ్చి విలువైన సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన కమిటీలు, చైల్డ్ సేఫ్టీ కమిటీలు కచ్చితంగా పాఠశాలలలో చేయాలని సూచించడం జరిగింది. అలాగే ప్రభుత్వ గెజిటెడ్ హెడ్మాస్టర్ లకు ప్రతి గెజిటెడ్ హెడ్మాస్టర్ నాలుగు నుంచి ఐదు పాఠశాలలు విజిట్ చేసే విధంగా చూడాలని మండల విద్యాధికారి గోపాల్ సూచించారు.

## ఒగ్గు అంటే శివుని చేతిలో ఢమరుకం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**యాలాల్ జనవరి 8 ప్రజా జ్యోతి**

ప్రజాకళల పరిరక్షణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ మరియు శ్రీ మల్లికార్జున ఒగ్గుకళా సేవాసమితి వారి ఆధ్వర్యంలో యాలాల్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామంలో 21 రోజుల పాటు జరిగినఒగ్గు డోలు శిక్షణ శిబిరం ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం హైదరాబాద్ రోడ్ ప్రక్కనే ఖరీదైన ఎకరం స్థలం కురవ సంఘంకు ఇవ్వడం జరుగుతుందని, ఆ స్థలంలో భవన నిర్మాణానికి కృషి చేస్తానని, శిక్షణ అనంతరం చక్కటి ప్రదర్శన చేసిన ఒగ్గు డోలు కళాకారులను అభినందిస్తూ భవిష్యత్తులో ఇక్కడ శిక్షణ పొందిన కళాకారులకు రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించే అవకాశం కల్పించే విధంగా కృషి చేస్తానని అన్నారు పి ఐ సి ఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి దారా సింగ్ కురువ సంఘ వివిధ మండలాల చైర్మన్ లు యాలాల మండల్ బిసి సెల్ అధ్యక్షుడు అమృతప్ప మాజీ గ్రంథాలయ చైర్మన్ మురళి గౌడ్ మాజీ వికారాబాద్ జిల్లా కోఆప్షన్ సభ్యుల అక్బర్ బాబా డైరెక్టర్ రాజు హనుమంతు ముదిరాజ్ జక్కపల్లి మైపాల్ టిఆర్ఎస్ యాలాల మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి పూజారి కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో నిరంకుశ పాలన కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే కేసులతో బెదిరిస్తున్నారు

**-రాజ్యాంగం చేత పట్టుకుని తిరిగిన కాంగ్రెస్ నాయకులు ప్రజల హక్కుల్ని హరిస్తున్నారు**

**-అంబేద్కర్ కు వినతి పత్రం అందజేసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్**

**-అక్రమ కేసులకు నిరసనగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పేటలో మౌన ప్రదర్శన**




**అందోలు, జనవరి08 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందంటూ అంబేద్కర్ కు వినతి పత్రం అందజేసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు. బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులకు నిరసనగా మాజీ ఎంఎల్ఎ చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో బుధవారం పేటలో భారీ మౌన ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ రాజ్యాంగ దుర్వినియోగ తీరుపై అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా మాజీ ఎంఎల్ఎ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ పట్టుబడుతున్న బిఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టడం, బెదిరింపులకు పాల్పడడం ప్రజల హక్కులను హరించడమే అంటూ ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. ఎన్నికల సందరాభంగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, హామీల అమలుపై ప్రశ్నిస్తే అక్రమ కేసులతో వేధిస్తున్న ప్రభుత్వ తీరును నిరసిస్తూ అందోలులో మౌన ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా రాజ్యాంగం చేత పట్టుకుని తిరిగిన కాంగ్రెస్ నాయకులు ప్రజల హక్కుల్ని హరిస్తున్నారని, వ్యవస్తలన్నీ చెరబట్టి గుప్పెట్లో పెట్టుకుని రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న ప్రభుత్వ తీరుకు నిరసనగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు ప్రజల హక్కులు కాపాడాలని వినతిపత్రం సమర్పించామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీ అమలు ఏమయ్యిందని ప్రశ్నించారు. రైతులకు ఇస్తానన్న రైతు భరోసా 15,000, మహిళలకు 2500, పింఛన్ల పెపు, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకై ప్రజల పక్షాన ప్రభుత్వంతో పోరాడుతున్న బిఆర్ఎస్ నాయకుల మీద, బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకత్వం మీద తప్పుడు కేసులు బనాయించి అరెస్టులకు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలని, కక్ష్య సాదింపు చర్యలు మాని ప్రజాహితం కోసం పాలన సాగించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్మన్ జైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మాసాంపల్లి నారాయణ, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు వీరప్ప, లింగ గౌడ్, వీర రెడ్డి, విఠల్, నాగభూషణం, వెంకన్న, రమేష్, సీనియర్ నాయకులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ దాడి హేయమైన చర్య

**అందోలు, జనవరి08 (ప్రజాజ్యోతి):**



బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ దాడి హేయమైన చర్య అని ఈ దుశ్చర్యను అందోల్ నియోజకవర్గ నాయకులు ముక్త కంఠంతో ఖండించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ దాడి సంఘటన సందర్భంగా పార్టీ కార్యాలయంలో సమావేశమైన బారతీయ జనతా పార్టీ అందోల్ నియోజకవర్గ నాయకులు బుధవారం సమావేశమై రాష్ట్ర పార్టీ కార్యాలయంపై జరిగిన ఈ దాడిని తీవ్రంగా పరిగనిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భాద్యతతో వ్యవహరించాలని ఇలాంటి దాడులను ప్రోత్సహించడం దిగజారుడు తనమని అన్నారు. ప్రజాస్వామ్య పాలన చేతకాక ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఏం చేయాలో తెలియక అసంబంధమైన చర్యల ద్వారా ప్రజల దృష్టిని మరల్చే హేయమైన చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఓ రెండు మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న మీరు ఇలా ఎగిరిపడుతే దేశాన్ని పరిపాలిస్తున్న పార్టీగా ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ కార్యకర్తలుగా మేం గట్టిగా గర్జిస్తే ఆ గాలికే ఊడిపోయే ప్రభుత్వం మీదని, మా సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు. ఇలాంటి గుండా రాజకీయాలు ఇకపై సాగవని, చిల్లర రాజకీయాలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఖబర్దార్ మిస్టర్ రేవంత్ రెడ్డి అని వారు ముక్త కంఠంతో తీవ్రంగా హెచ్చరించారు. ఇలాంటి దాడులకు భయపడేదిలేదని, మా ఓర్పు, శాంతం, సహనం నశిస్తే ఎలా ఉంటుందో కూడా చూపిస్తామని వారు అన్నారు. మా పార్టీ ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు కట్టబడి ఉండే పార్టీ మేము ప్రతిదాడులకు పాల్పడితే గాలిలో కొట్టకుపోతారని హెచ్చరించారు. పార్టీ ఆఫీస్ పై పోలీసుల సమక్షంలో దాడులు జరిగాయంటే.. ఈ ఘటన వెనుక సీఎం రేవంత్ రెడ్డి కుట్ర దాగుందని ఆరోపిస్తూ, ఇందుకు ఆయన బాధ్యత వహించాలన్నారు. దాడిలో పాల్గొన్న వారినెవ్వరినీ వదలకుండా వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దాడికి పాల్పడిన బాధ్యుల బరతం మేమే పడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గ కన్వీనర్ మఠం చంద్రశేఖర్, మండల అద్యక్షులు గోపన్ పల్లి శివశంకర్, శివచందర్, ప్రవీణ్ ముదిరాజ్, మధు రెడ్డి, కార్తిక్ గౌడ్, సీనియర్ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

**– విద్యార్థులకు అవగాహన కల్పించిన దౌల్తాబాద్ ఎస్సై ప్రేమ్ దీప్**

**రాయపోల్ జనవరి 8 ప్రజా జ్యోతి**



సైబర్ జాగృక్త దివస్లో భాగంగా బుధవారం దౌల్తాబాద్ జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ విద్యార్థినీలకు దౌల్తాబాద్ ఎస్ఐ ప్రేమ్ దీప్ సిబ్బంది కలసి ప్రత్యేకంగా డిజిటల్ అరెస్టు మోసాల గురించి ఇందులో వివరించడం జరిగినది. సైబర్ నెరగాళ్ళు గుర్తుతెలియని కాల్స్ చేసి మీ ఆధార్ కార్డ్ లేదా మీ ఫోన్ నెంబర్ లేదా మీ బ్యాంక్ అకౌంటు నెంబర్, మనీ లాండరింగ్ లేదా డ్రగ్ ట్రాఫికింగ్ లేదా సైబర్ నేరాలలో ఉపయోగించబడినది అని బెదిరించి వాట్సప్ కానీ స్కైప్ ద్వారా గాని వీడియో కాల్స్ ఛేసి ప్రభుత్వ అధికారుల యూనీఫార్మ్ లు ధరించి నకిలీ ఎఫ్ఐఆర్ లు, నకిలీ అరెస్ట్ వారెంట్ లు మరియు నకిలీ కోర్టు ఆర్డర్ లు చూపించి డిజిటల్ అరెస్ట్అని బయపెట్టి అమాయకుల యొక్క బ్యాంక్ అకౌంటు లలో నుండి వారి అకౌంటు లలోకి డబ్బులు ట్రాన్ఫర్ చేయించుకుంటారు. అసలు డిజిటల్ అరెస్ట్ అనేది ఉండనే ఉండదు అని వారికి చెప్పడం జరిగినది, వాటికి సంబందించిన విషయాల పై వారికి ఉన్న సందేహాల పై నివృత్తిని కల్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ వెంకట లక్ష్మీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# హైవే పనులు ప్రారంభించాలని మంత్రికి వినతి

చేవెళ్ల జనవరి 08(ప్రజా జ్యోతి):




అప్ప జంక్షన్ నుండి మన్నెగూడ వరకు మంజూరైన జాతీయ రహదారి నెం.163 విస్తరణ పనులు అనేక కారణాలవల్ల ఆలస్యం అవుతున్నాయని ప్రతి రోజూ రహదారిపై వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయన్నారు. రోడ్డు చిన్నగా ఉండడంతో రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. రోడ్డుపై ప్రమాదాలు నిత్య కృత్యమవుతున్నాయని తెలిపారు. ఈరోడ్డుపై ప్రజలు ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకుంటున్నవారు కొందరైతే, దీర్ఘకాలిక వైకల్యాన్ని చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెలరోజుల వ్యవధిలో 15 మంది మృతిచెందడం జరిగిందని మంత్రికి తెలిపారు. వృత్తి, ఉద్యోగరీత్యా తరచూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నగరానికి వెళ్తున్నారని ఈరహదారిపై జరుగుతున్న ప్రమాదాలను చూసి భయభ్రాంతులకు గురవుతున్నారు. వికారాబాద్, రంగారెడ్డి జిల్లావాసులకు ఈరోడ్డు నరకప్రాయంగా మారిందని తెలిపారు. రోడ్డు కోసం నిధులు మంజూరై ఏళ్లు గడుస్తున్నా రోడ్డు పనులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన చందంగా ఉందన్నారు. కావున అమాత్యులు, పెద్దలు రోడ్డు విషయమై దృష్టి సారించి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ. సంక్రాంతి తర్వాత రోడ్డు విస్తరణ పనులను చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విగ్నేష్ గౌడ్, వంగ శ్రీధర్ రెడ్డి, అబ్దుల్ గని, నరేందర్, చీర శ్రీనివాస్ యాదవ్, తోట శేఖర్,అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.

# ఉద్దెమర్రి వెంకన్నకు వైకుంఠ ఏకాదశి ఉత్సవానికి ముస్తాబు

- ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారి దర్శనం

శామీర్ పేట్, జనవరి 08,(ప్రజాజ్యోతి)



అత్యంత ప్రాచీన పుణ్య క్షేత్రమైన,అక్కన్న మాదన్నలు నిర్మించిన అతి పురాతనమైన,పవిత్రవాగు తీరాన ఉద్దెమర్రి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి ఉత్సవాలు ప్రతి సంవత్సరం వైభవంగా జరుగుతాయి. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి లో జనవరి 10న శుక్ర వారం రోజున సాంప్రదాయ వైదిక ఆగమ పద్ధతిలో నిర్వహించే ఈ ఉత్సవ వేడుకలకై, వైకుంఠ ద్వార దర్శనార్థం, భక్తులు రానున్నందున దేవాలయంను, వైకుంఠ ద్వారాన్ని వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో నిమగ్నమైనారు. ముక్కోటి ఏకాదశికి ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. వైకుంఠనాథుడి దర్శణానికి వైకుంఠ ద్వార దర్శణ మండపాలను సిద్ధం చేశారు. మండపాన్ని ప్రత్యేకంగా ఆలంకరించి సుందరంగా ముస్తాబు చేశారు. శ్రీ విష్ణు శివాలయంలో ఉన్న ఉత్తర ద్వారం నుంచే భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శ్రీ విష్ణు శివాలయంకి భక్తులు శ్రీనివాసుడిని ఉత్తర ద్వారం నుంచి దర్శించుకోనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనేందుకు ఏర్పాట్లు తెల్లవారుజామున ఐదు గంటలకు ఉత్తర ద్వారం వద్ద ప్రత్యేక పూజలు చేసి, భక్తుల ప్రవేశానికి అనుమతివ్వనున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా నిర్వహించిన పూజలకు భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యేందుకు ఆలయ కమిటీ తగిన ఏర్పాట్లు చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



యూత్ కాంగ్రెస్ గుండాలు నిన్న బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయం పై దాడి కి నిరసనగా ఈ రోజు మన్సూరాబాద్ డివిజన్ ఎల్ బి నగర్ జాతీయ రహదారి పై కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి అరాచకాలు పడితే సహించేది లేదని అన్నారు మీకు దమ్ముంటే ప్రభుత్వం ప్రవేశ పెట్టినట్టు వంటి హామీలను నెరవేర్చాలి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నీటి మూటలుగా మిగిలిపోయాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క ఎన్నికల హామీలు నెరవేర్చకపోగా డైవర్షన్ రాజకీయం చేస్తున్నారని నిన్న దాదాపు వంద మందితో చేసిన దాడిని బిజెపి పార్టీ కార్యకర్తలు పదిమందే వంద మంది గుండాలకు సమాధానం చెప్పారని మూడోందల మంది పోలీసులు వున్నా బిజెపి కార్యకర్తలు గాంధీ భవన్ నాయకుల బట్టలు ఉడదిసారని మా నాయకులు ఆదేశిస్తే ఒక్క కాంగ్రెస్ నాయకుడు బయట తిరగలేని పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్, ఎల్ బి నగర్ నియోజకవర్గ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, నీళ్ల అంజనకుమార్ గౌడ్, మునగాల హరీష్ రెడ్డి, పాతూరి శ్రీధర్ గౌడ్,యంజాల జగన్,కదారి యాదగిరి యాదవ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కేసారం శ్రీనివాస్



చేవెళ్ల జనవరి 08(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ బుధవారం తన వందమంది అనుచరులతో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్పీకర్ మంత్రి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో మహిళలకు 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇలాంటి పథకాలు నచ్చి పార్టీలోకి చేరనన్నారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి గ్రామ నాయకులు పాల్గొన్నారు.ం

## ట్రాస్మా ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి




కుత్బుల్లాపూర్ జనవరి 8(ప్రజా జ్యోతి )

ట్రాస్మా తెలంగాణ రికగినైజ్డ్ స్కూల్ మానేజ్మెంట్ అసోసియేషన్ వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రమాణ స్వీకరణ మహోత్సవ కార్యక్రమానికి వారి ఆహ్వాన మేరకు ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ట్రాస్మా స్టేట్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, ట్రాస్మా స్టేట్ జనరల్ సెక్రటరీ ఐ. వి రమణ రావు, ట్రాస్మా స్టేట్ ట్రీసురర్ ఎస్. జయ సింహా గౌడ్ శాల్వాతో సత్కారించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మరియు స్కూల్ యజమాన్యం వారు తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ లో మహిళా ప్రసవం

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి08:



అంబులెన్స్ లో మహిళా ప్రసవించిన ఘటన నారాయణపేట జిల్లా కొత్తపల్లి లో జరిగింది. మండల పరిధిలోని వీరారం పెద్ద తండా కు చెందిన మనిషా భర్త భాస్కర్ నాయక్ ఇవాళ మధ్యాహ్నం పురిటి నొప్పులు రావడంతో మద్దూర్ ప్రభుత్వా ఆసుపత్రికి తీసుకోరాగ ఇక్కడి నుంచి జిల్లా ఆస్పత్రికి 108 అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గమధ్యంలో మగ బిడ్డకు జన్మనిచ్చింది ఈఎంటి తాజుద్దీన్ పైలట్ ఫయాజ్ ఖాన్ సకాలంలో తగిన చర్యలు తీసుకున్నారు తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని వెల్లడించారు.

## జిల్లా అక్షరాస్యతలో పురోగతి సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్**



**గద్వాల జనవరి 08 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. బుధవారం వడ్డేపల్లి మండలంలోని శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పదవ తరగతి యాక్షన్ ప్లాన్ పై అలంపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రధానోపాధ్యాయులు,విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మండలాలవారీగా విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం చేపడుతున్న యాక్షన్ ప్లాన్, తీసుకుంటున్న ప్రత్యేక చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు.జిల్లా అక్షరాస్యతలో పురోగతి సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు .2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలో జిల్లా 32వ స్థానంలో ఉన్నామని,ఈ సంవత్సరం కనీసం 8 స్థానాలు మెరుగుపరచి ఉత్తమ స్థాయిలో నిలవాలని లక్ష్యంగా పెట్టుకుని ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.పదవ తరగతి 100% ఉత్తీర్ణత కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల ప్రిపరేషన్ కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని,గత సంవత్సరాల ప్రశ్నా పత్రాలను అధ్యయనం చేయించాలన్నారు. విద్యార్థులు గైర్హాజరు కాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, రెండు నెలల కఠిన సాధనతోనే విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించగలరని అన్నారు.ప్రతీ పాఠశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి,10/10 సి జి పి ఎ సాధించేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని,అలాగే ఫెయిల్ అయ్యే విద్యార్థులను ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఉపాధ్యాయుల కొరతను డి.ఎస్సీ, విద్యా వాలంటీర్ల ద్వారా నియమించడం జరిగిందన్నారు. పాఠశాల స్థాయిలో విద్యా నాణ్యత, భోజనాల నిర్వహణ వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, డి.ఈ.ఓ అబ్దుల్ గని,అన్ని మండలాల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

**నాగర్ కర్నూల్ జనవరి 8 ప్రజా జ్యోతి ప్రతినిధి**



తిమ్మాజీపేట మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ కార్య క్రమంలో భాగంగా బుధవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కుచుకుళ్ల రాజేష్ రెడ్డి ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు ఎంపీడీవో లక్ష్మీ దేవమ్మ, డిప్యూటీ తాసిల్దార్ జ్యోతి,అగ్రికల్చర్ అధికారి కమల్ కుమార్,ఎస్ ఐ నరేందర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేధావుల సంఘీభావ సభను జయప్రదం చేయాలి

- ఎస్సీ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావ సభ
- సంఘీభావ కరపత్రాలు ఆవిష్కరించిన నాయకులు
- ఈనెల 11న ఓయూ టాగూర్ ఆడిటోరియంలో సభ



**యాచారం, జనవరి 08 (ప్రజాజ్యోతి):**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావ సభను జయప్రదం చేయాలని ఎంఈఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. ఈనెల 11న ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించనున్న సంఘీభావ సభ విజయవంతానికై నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడారు. సుదీర్ఘ మూడు పదుల కాలంలో మాదిగలు చేస్తున్న పోరాటానికి మేధావి వర్గం తమ సంపూర్ణ మద్దతు ప్రకటించేందుకు సామాజిక బాధ్యతగా భావించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని చెప్పడానికి మేధావులు ఎందరో ఈ సభలో పాల్గొననున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ నాయకులు గడ్డం యాదయ్య, డివిజన్ ఉపాధ్యక్షులు తొట్ల బాలరాజు,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాజీ మండల ప్రెసిడెంట్ బోడ కృష్ణ, ఎమ్మెస్పీ నాయకులు ముత్యాలు ఎమ్మార్పీఎస్ మండల ప్రెసిడెంట్ మూలి మహేష్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద లింగం, మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# బిగ్'సి' లో సంక్రాంతి సందర్భంగా వినూత్న ఆఫర్లు

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల లోనే నెంబర్.1 మొబైల్ రిటైల్ విక్రయ సంస్థ బిగ్ 'సి'.. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించింది. సంస్థ ఫౌండర్ సి.యం.డి. శ్రీ యం. బాలు చౌదరి ఈ ఆఫర్ల వివరాలను వెల్లడించారు. బిగ్ సి లో ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి మొబైల్ కొనుగోలుపై రూ.10,000 వరకు విలువగల మొబైల్ ప్రొటెక్షన్ తో పాటు, రూ.5.999 విలువగల స్మార్ట్ వాచ్ లేదా రూ.1,799 విలువగల ఎయిర్ బడ్స్ ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఆవిష్కరించబడిన OPPO Reno 13 మొబైల్స్ తమ అన్ని బిగ్ సి షోరూమ్స్ లలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ మొబైల్స్ కొనుగోలు పై రూ.7990 విలువగల స్విస్ మిలిటరీ స్పీకర్ తో పాటు వన్ ఇయర్ మొబైల్ ప్రొటెక్షన్ మరియు రూ.5000 వరకు ఇన్స్టెంట్ కాష్ బ్యాక్ అందిస్తున్నామని తెలిపారు. పై ఆఫర్లతోపాటు క్రింద పేర్కొన్న ఆఫర్లు కూడా మొబైల్స్ కొనుగోలుపై అందిస్తామని పెర్కొన్నారు. మొబైల్ కొనుగోలుపై రూ. 15,000 వేల వరకు తక్షణ క్యాష్ బ్యాక్. Branded Accessories 2 51 ఎలాంటి వడ్డీ మరియు డౌన్ పేమెంట్ లేకుండానే మొబైల్ కొనుగోలు చేసే ఆకర్షణీయమైన సదుపాయాన్ని కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. Iphone మొబైల్ కొనుగోలుపై రూ.5,000 వరకు ఇన్స్టంట్ డిస్కౌంట్ Vivo & Oppo మొబైల్స్ కొనుగోలుపై UPTO10% వరకు క్యాష్ బ్యాక్ Oneplus & Realme మొబైల్స్ కొనుగోలుపై రూ.3,000 వరకు ఇన్స్టాంట్ డిస్కౌంట్ MI మొబైల్స్ కొనుగోలుపై రూ.5,000 వరకు ఇన్స్టంట్ డిస్కౌంట్ అంతే కాకుండా ఎ.టి.యం కార్డుపై ఎలాంటి వడ్డీ మరియు డౌన్ పేమెంట్ లేకుండానే మొబైల్, స్మార్ట్ టీవీ, ల్యాప్టాప్, ఎయిర్ కండీషనర్ లు కొనుగోలు చేసే ఆకర్షణీయమైన సదుపాయాన్ని కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పండుగను, ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆఫర్లు ప్రకటించడం బిగ్'సి' ఆనావాయితీ అని, అలాగే ఈ సంక్రాంతి సందర్భంగా కూడా ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తోందని ఆయన తెలిపారు. ప్రజానీకమంతా ఈ ఆఫర్లను వినియోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. యం. బాలు చౌదరి ఫౌండర్ - సి.యం.డి.



సంక్రాంతి ఆఫర్లను ఆవిష్కరిస్తున్న బిగ్ 'సి' సంస్థ ఫౌండర్ మరియు సి.యం.డి. శ్రీ యం. బాలు చౌదరి

# చరిత్రకెక్కిన "మెఘా" రక్తదాన శిబిరం

- అంబరానంటిన మేఘారెడ్డి పుట్టినరోజు వేడుకలు
- జిల్లా వ్యాప్తంగా మొట్టమొదటిసారిగా 559 యూనిట్ల సేకరణ



**వనపర్తి, జనవరి 08 (ప్రజా జ్యోతి):**

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పుట్టినరోజు సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు చీర్ల చందర్ ఆధ్వర్యంలో వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మేఘా రక్తదాన శిబిరం అట్టహాసంగా కొనసాగింది. వనపర్తి నియోజకవర్గంలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా వేలాదిగా జనం తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానాన్ని చేశారు. ఈ రక్తదాన శిబిరాలలో హైయెస్ట్ 559 యూనిట్స్ రక్తం సేకరించినట్లు వైద్యాధికారులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం చరిత్రలో నిలిచిపోయిందని వారు పేర్కొనడం గమనార్హం. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేసిన వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పాల్గొని రక్తం దానం చేసిన దాతలు అందరికీ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మున్సిపల్ పరిధిలోని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల జనవరి 08(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. బుధవారం అయిజ మున్సిపాల్టీలో వివిధ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలోని పెండింగ్ పనులను నాణ్యతతో కూడిన విధంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పెద్దవాగుపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను పరిశీలించి, అంబేద్కర్ చౌక్ నుండి ఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్-వెజ్ మార్కెట్‌కి నేరుగా వెళ్లే రహదారిని మూసివేసి ట్రాఫిక్ కోసం డివైడర్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ప్రజలకు రాకపోకలో ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు.ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్-వెజ్ మార్కెట్ పనుల పురోగతిని సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. మార్కెట్‌కి అనుబంధంగా ఉండే ప్రవేశ రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. గద్వాల నుంచి ఐజ వరకు రోడ్డు మరమ్మతులు పరిశీలించి,రోడ్డు పనుల నాణ్యతను పరిశీలించారు. గద్వాల,ఐజా మునిసిపాలిటీలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రహదారలు,సీసీ రోడ్డు పనుల ప్రస్తుత స్థితిని చూసి,ఇంకా



పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు.కాంట్రాక్టర్లు పనులను సమాంతరంగా వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గద్వాల,ఐజా ప్రవేశదారుల వద్ద ఉన్న రహదారి పనులను ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే పూర్తిచేయాలని సూచించారు.ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, మున్సిపల్ కమీషనర్ రాజయ్య,ఆర్అండ్‌బీ ఈఈ ప్రగతి,కిరణ్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి

**- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**- ఎస్.హెచ్.జీల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు ప్రగతిపై సమీక్ష**

**గద్వాల జనవరి 08 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలతో ముందుకెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు నెలకొల్పి వేయి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే ఇంధన శాఖ,గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య పరస్పర ఒప్పందం ఖరారయ్యిందని తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రులు సీతక్క,కొండా సురేఖ,ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా,గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్,సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్,ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్ తదితరులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం ఆయా జిల్లాల కలెక్టర్లతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియపై ప్రగతిని సమీక్షించారు.ఐదు సంవత్సరాల వ్యవధిలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించిందని, ఈ దిశగా మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని గుర్తు చేశారు.ఈ ఆర్థిక చేయూతను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకుంటూ సమర్ధవంతమైన వ్యాపార లావాదేవీలతో ఆర్థిక పరిపుష్టి సాధించేలా అధికారులు తోడ్పాటును అందించాలని సూచించారు.మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం వారికి అందుబాటులో ఉన్న స్థలాన్ని, ప్రభుత్వ భూములను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు.సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం ఇప్పించేలా చొరవ చూపాలన్నారు.మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని,త్వరలోనే వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ నేపథ్యంలో ఆసక్తి,అర్హత కలిగిన మహిళా సంఘాలను గుర్తించి,భూసేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం అందించే ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు.సోలార్ ప్లాంట్ల ద్వారా ఒక మెగావాటు విద్యుత్ ఉత్పత్తికి నాలుగు ఎకరాల స్థలం అవసరం అవుతుందని,ఈ లెక్కన ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు వేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని అన్నారు. దేవాదాయ,ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని,ఆర్.ఓ.ఎఫ్.ఆర్ కింద గిరిజనులకు అందించిన భూములను సైతం అభివృద్ధి చేసుకునేందుకు వెసులుబాటు లభించిందని అన్నారు. గిరిజనులకు అందించిన భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు.తద్వారా సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం ఏర్పడుతుందని,




గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం కల్పించినట్లవుతుందని అన్నారు.హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని,హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నందున వీటి పైన పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు.దీనివల్ల ప్రభుత్వ భూములను పరిరక్షించుకునేందుకు కూడా అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. ప్రధానమంత్రి పీ.ఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉన్నందున,ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.ఈ దిశగా రైతులను ప్రోత్సహిస్తే తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఉంటుందన్నారు. అలాగే,ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ,చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని,ఈ మేరకు మినీ ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటు కోసం స్థల సేకరణపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు.దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని అన్నారు.రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా,ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరిగేలా ఉపాధి హామీ, గిరిజన శాఖ,స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూమి లభ్యత ఎక్కువగా ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు.ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరీవాహక ప్రాంతంలోని భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని సూచించారు.వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్, అదనపు కలెక్టర్ నర్సింగరావు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. తిరుపతిరావు,అడిషనల్ పిడి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ లేనిదే అభివృద్ధి లేదు

**-రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి**




**జడ్చర్ల : జనవరి 8 (ప్రజాజ్యోతి)**

పూర్వీకుల ఆహారము గొప్ప ఆహారమని జొన్నలు సజ్జలు కొర్రల వంటి చిరుధాన్యాలు తింటూ శ్రమిస్తూ తమ జీవనాన్ని కొనసాగించాలని సైన్స్ లేనిదే అభివృద్ధి లేదని రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు జిల్లాలో ప్రతిష్టాత్మకంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షులు జి చిన్నారెడ్డి పరిశీలించారు. అనంతరం విద్యార్థుల ప్రతిభను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్ లో ఎస్ వి కే యం అంతర్జాతీయ పాఠశాలలో మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి నేడు రెండవ రోజు సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తమ స్టాల్స్ ద్వారా ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆయన తిలకించి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సెమినార్లో ఏర్పాటుచేసిన మిల్లెట్స్ ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మిల్లెట్స్ యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా నేటి తరం విద్యార్థులు ఎంతో చక్కని ప్రతిభను కనబరుస్తున్నారని సైన్స్ జీవితంలో ఎంతో గొప్పదని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు దోహదపడుతుందని ఆయన అన్నారు. కాగా ఈ యొక్క వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన వేలాది మంది విద్యార్థులు తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ మండల విద్యాధికారి మంజుల దేవి ఉపాధ్యాయ బృందం తదితరులు పర్యవేక్షిస్తున్నారు

# స్క్రాప్ దుకాణంలో అగ్ని ప్రమాదం

**- రెండు లక్షల ఆస్తి నష్టం**



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 08 (ప్రజా జ్యోతి):**

బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు స్క్రాప్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని 167 జాతీయ రహదారి పక్కన గల స్క్రాప్ దుకాణంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం స్తంభించడంతో ఒకసారిగా పెద్ద ఎత్తున మంటలు జరిగాయి. అగ్ని ప్రమాదంలో స్క్రాప్ దుకాణంలోని ప్లాస్టిక్ వస్తువులు మరియు పేపర్స్ అంటుకోవడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. దీంతో పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్మేశాయి. స్థానికులు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన ప్రాంతానికి చేరుకుని ఫైరింజన్‌ల సాయంతో మంటలను అదుపు చేశారు. ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో దాదాపు రెండు లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు స్క్రాప్ దుకాణం యజమాని తెలిపారు.

# సైబర్ నేరాల పై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి:మద్దూర్ ఎస్ఐ రామ్ లాల్

- మద్దూర్ గీతాంజలి హైస్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన




నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి08:

నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మద్దూరు టౌన్ లోని గీతాంజలి హైస్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరాలు, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,గుడ్ టచ్ బ్యాచ్, బాల్యవివాహాలు, పోక్సో కేసులు, సెల్ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు తదితర విషయాలపై విద్యార్థులకు మద్దూర్ పోలీసులు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దూర్ ఎస్ఐ రామ్లాల్ మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో సాంకేతిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తుందని దాంతోపాటు సైబర్ నేరగాళ్లు ఎలాంటి మోసాలకు పాల్పడుతున్నారో విద్యార్థులకు పోలీసు అధికారులు అవగాహన కల్పించారు. ప్రధానంగా ప్రస్తుతం ఫైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ అంటూ మోసాలకు పాల్పడుతున్న తీరును విద్యార్థులకు తెలియజేయడంతో పాటు పోలీసులు ఎప్పుడు డిజిటల్ అరెస్ట్ లు చేయరని.పోలీస్ యూనిఫారం ధరించి వీడియో కాల్ ద్వారా డిజిటల్ అరెస్టు చేస్తాం సైబర్ నేరగాళ్ళ బెదిరింపులకు కంగారు పడవద్దని మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని. ఎవరైనా సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసానికి గురైతే తక్షణమే 1930 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం చేయడం ద్వారా పోగొట్టుకున్న సొమ్మును తిరిగి పొందేందుకు అవకాశం వుంటుందని ఎస్ఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దూరు పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో సమస్యలు పరిష్కరించండి

- అధికారులకు సూచించిన దేవరకద్ర ఎమ్మెల్యే




అడ్డాకుల, జనవరి 8 (ప్రజాజ్యోతి)

గ్రామాలలో నెలకొన్న వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో అధికారులు, మండలం లోని వివిధ గ్రామాల ప్రజలతో ముఖాముఖి, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలోని ప్రజలు విద్యుత్, రోడ్లు, పెద్ద వాగుపై బ్రిడ్జి, చెక్ డ్యామ్ ల నిర్మాణాల గురించి ప్రస్తావించారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# పది లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి08:




నారాయణపేట జిల్లాలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.గతేడాది పది లో సాధించిన ఉత్తీర్ణత కంటే ఈ సారి మెరుగు పడాలన్నారు.గతేడాది ఉత్తీర్ణత శాతం పెంచడానికి నిర్వహించిన ప్రత్యేక తరగతులు, విధానాలను అమలు చేసి పదిలో వంద శాతం ఫలితాలు రాబట్టాలని కలెక్టర్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని కాంప్లెక్స్ హెచ్ ఎం ల తో పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంపు పై ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలల వారీగా ఎస్. ఏ -1 ఫలితాలపై సమీక్షించారు. ఎస్ ఎ-1 ఫలితాలు ఆశాజనకంగా లేవని, ఇంకా మెరుగు పడాలని ఆయా పాఠశాలల హెచ్ ఎం లకు సూచించారు. గతేడాది వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలో అవలంభించిన విధి విధానాల గురించి చర్చించారు. ఈ సారి ముందస్తుగా తగిన ప్రణాళిక రూపొందించుకుని ఫలితాలలో జిల్లా రాంక్యు ను గతేడాది కంటే మెరుగైన స్థానంలో నిలిచేలా విద్యాధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె కోరారు. ముఖ్యంగా వెనక బడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా వ్యక్తిగత శ్రద్ధ చూపి వారిని ఆయా సబ్జెక్టులలో మంచి మార్కులు సాధించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కేజీబీవీ లు, గురుకులాల్లో క్యాటగిరి వారీగా విద్యార్థుల జాబితాను రూపొందించి సీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వెనుక బడిన సబ్జెక్టులలో ముందు ఉండేలా మెలకువలు నేర్పించాలని సూచించారు.పక్షం రోజుల తర్వాత మళ్ళీ సమీక్ష చేద్దామని, అంతలోపు విద్యార్థుల విద్యా నైపుణ్య సామర్థ్యాల పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, డీ ఈ ఓ గోవింద రాజులు, సెక్టరియల్ అధికారులు పాల్గొన్నారు.

# ఆలయాలు మన సంస్కృతి నిలయాలు ఆలయాల పరిరక్షణ అందరి బాధ్యత

-రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి

అందోలు, జనవరి08 (ప్రజాజ్యోతి):



ఆలయాలు మన సంస్కృతి నిలయాలని, పురాతన ఆలయాలను సంరక్షించుకోవడం మనందరి బాధ్యత అని రంగంపేట పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ప్రవచించారు. అందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామంలోని పురాతన పోచమ్మ ఆలయ పునఃశ్చరణ సంకల్పం సందర్భంగా బుధవారం వారు ఆలయాన్ని సందర్శించి, ఆనంద్ పూజారి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ విశిష్టతను మాదవానంద స్వామి వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రవచించారు. ఆలయాలు మన సంస్కృతికి నిలయాలు అని, ఆలయాలను పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని గుర్తుచేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు మనకు వారసత్వంగా అందిస్తున్న వేదికలు ఆలయాలు అని అన్నారు. మన సంస్కృతిలో ఆలయాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, అటువంటి ఆలయాలను ప్రతి నిత్యం దర్శించడం ద్వారా ప్రజల ప్రవృత్తిలో మార్పు వస్తుందని, మానసిక ప్రశాంతతో పాటు మనోధైర్యం సన్మార్గం లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆలయాలను దర్శించడం అలవాటుగా చేసుకోవాలని, తద్వారా లభించే మానసిక ఆనందాన్ని, సన్మార్గంలో ప్రయాణించాలనే సంకల్పంతో జీవనాన్ని సాగించాలని హితబోధ చేశారు. కార్యక్రమంలో భక్తులు శేరి వెంకట్రెడ్డి, సురేష్ పంతులు, గజవాడ వీరేశం, గ్రామ పెద్దలు నోమన్నగారి వెంకటరెడ్డి, తెణుగు మహిపాల్, కమ్మరి నాగభూషణం, చక్రాల వెంకయ్య, వని శంకరయ్య, గ్రామస్తులు గజేందర్ రెడ్డి, మాధవరెడ్డి, శంకర్ రెడ్డి, మొరబోయిన కృష్ణ, దుర్గయ్య, ఈశ్వరయ్య, సంగమేశ్వర్, ఎల్లయ్య, భీరప్ప, విఠల్, గోపాల్, చెంద్రయ్య, నర్సింలు, యాదయ్య , క్రిష్ణ, శ్రీనివాస్, రమేశ్, శ్రీశైలం, గోవర్ధన్, మొగులయ్య, మచ్చెందర్, ఆంజనేయులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి బిజెపి నాయకులు డిమాండ్

- మద్దూర్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించిన బిజెపి నాయకులు
- బిజెపి పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం అమానుషం:వెంకటయ్య,భవాని శంకర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి08:




నారాయణపేట జిల్లా మద్దూరు మండల ప్రెస్ క్లబ్ లో బిజెపి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ నాగంపల్లిలో బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం అమానుషమని మద్దూర్ మండల బిజెపి అధ్యక్షులు భవాని శంకర్ ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశంలో విమర్శించారు.బిజెపి సీనియర్ నాయకులు వెంకటయ్య మాట్లాడుతూ హైదరాబాద్ నందు బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడం క్రమశిక్షణ రహిత చర్య అని ఎద్దేవా చేశారు.రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా తన మేనిఫెస్టోలో తెలంగాణ రాష్ట్రం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అధికారం చేపట్టిన 100 రోజుల్లో అమలు పరుస్తామని నేటికి అమలు చేయక వివిధ అంశాలతో కలయాపన చేస్తున్నారని అన్నారు. రైతు భరోసా 15000, రైతు బీమా, వృద్ధాప్యం పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లో తులం బంగారం,ఇందిరమ్మ ఇండ్లు, 500కే సిలిండర్, ఇలా మరెన్నో ఉన్నాయని అన్నారు.రాజకీయ పార్టీల నాయకులు లేదా కార్యకర్తలు క్రమశిక్షణతో మమేకం కావాలి కానీ బెదిరింపులతో పరిపాలించడం అసాధ్యమని అన్నారు. నేడు మీ పరిపాలన ఉంటే రాబోవు కాలంలో మా పరిపాలన ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకటయ్య, విజయ భాస్కర్ రెడ్డి, రాజు గౌడ్, రవికుమార్, భరత్ కుమార్, రఘు వివిధ గ్రామాల బిజెపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం





**.స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ ఉత్పత్తి కేంద్రాలుఏర్పాటు**

**.త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం**

**రాష్ట్ర ఉప. ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**




**మెదక్ (ప్రజాజ్యోతి )** మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం గా స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటుకు .త్వరలో టెండర్లు ఖరారు చేస్తామని రాష్ట్ర ఉప. ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ది శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖలతో ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా భూమి సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధనతో పాటు ఆర్థికాభివృద్ధికి అవకాశాలు కల్పించాలని తెలిపారు. నూతన విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణాభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. పెద్ద మొత్తంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్న క్రమంలో వారు వివిధ రకాల వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ నెల 20వ తేదీ వరకు కనీసం ప్రతి జిల్లాలో 150 ఎకరాలు గుర్తించి నివేదికలు అందించాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ, రెడ్కో ద్వారా త్వరలో టెండర్లు పూర్తి చేసి ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు త్వరితగతిన పూర్తి చేయు విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 వేల ఎకరాలు సేకరించాల్సి ఉందని తెలిపారు. దేవాదాయ, అటవీశాఖ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని సూచించారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చిన భూములు నిరుపయోగంగా ఉంటే వినియోగించి వారికి ఆర్థిక సహకారం అందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అలాంటి భూముల్లో సోలార్ ప్లాంటు ద్వారా బోర్లు వేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారాలు నిర్వహణకు అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూమి లభ్యత ఎక్కువగా ఉన్న ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చర్యలను పరిశీలించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయని, వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు.

ప్రధానమంత్రి కుసుమ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడిందని ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని, దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి, పర్యావరణ పరిరక్షణకు అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది ... భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. ఐడిఓసి కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో నర్సాపూర్లో దేవస్థానం భూమి 100 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. జిల్లాల లక్ష్యాలకు అనుగుణంగా ఇంకో 50 ఎకరాల భూమిని నిర్దేశించిన గడువులోగా పూర్తిస్థాయిలో గుర్తించి ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేసి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు, జిల్లాలో టోటల్ సబ్ స్టేషన్స్ 75 ఉన్నాయని సర్వే నెంబర్లు వారీగా నివేదికలు అందజేసే విధంగా టీజీఎస్పీడీసీఎల్ అధికారులు సూచించినట్టు చెప్పారు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ జోజి , డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి శశికళ, టీజీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఏ శంకర్, డి.ఇ చాంద్ షరీఫ్ పాషా, ఎ.డి మోహన్ ,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శివారు ప్రాంతాల్లో వేగంగా జరుగుతున్న నగరీకరణ, పట్టణీకరణలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలి: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ జనవరి 8(ప్రజా జ్యోతి )**

మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ చైర్మన్ ఎంపీ ఈటల రాజేందర్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాల సమీక్షా సమావేశంలో భాగంగా నిర్వహించిన "దిశ" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు , ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్ , మల్లారెడ్డి , మర్రి రాజశేఖర్ రెడ్డి , బండారి లక్ష్మారెడ్డి , అరికెపూడి గాంధీ హాజరై స్థానికంగా నెలకొని ఉన్న సమస్యలు, చేపట్టవలసిన చర్యలపై చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని సమస్యలపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలో 10% మూసి బాధితులకు ప్రభుత్వం ఇస్తామని అంటున్నా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లల్లో వచ్చి ఉండేందుకు వారు ముందుకు రావడం లేదు. కాబట్టి మిగిలి ఉన్న ప్లాట్ లలో కనీసం 10% స్థానికంగా ఉన్నవారికి కేటాయింపులు చేపట్టాలి.

కుత్బుల్లాపూర్ లో వివిధ ప్రాంతాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద లబ్దిదారులకు ఇల్లు అప్పగించాము కానీ వారికి అవసరమైన మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించలేదు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద అంగన్ వాడి సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రేషన్ షాపులను ఏర్పాటు చేయాలి.

అదేవిధంగా ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమాలు నిర్వహించేందుకు స్థానికంగా ఎటువంటి స్మశాన వాటికలు లేవు. కావున ప్రభుత్వ స్థలాలలో (హిందూ, ముస్లిం, క్రిస్టియన్లతో పాటు ఇతరులకు) స్మశాన వాటికలకు స్థలాన్ని కేటాయించి అన్ని వసతులతో కూడిన స్మశాన వాటిక లను నిర్మించి ఇవ్వాలి.

అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద అన్నీ మతాల వారికి అనుగుణంగా ప్రార్థన మందిరాలు నిర్మించుకునేందుకు స్థలాలను.. కేటాయించాలి.




.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33 డివిజన్లలోని నడిచే 33 స్వచ్ఛ, ఆటోలలో 30 ఆటోలు పాడైపోవడంతో చెత్త తరలింపులో తీవ్ర జాప్యం జరగడంతో ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉంటుంది. గతంలో పారిశుద్ధ నిర్వహణలో ఎన్నో "స్వచ్ఛ్ అవార్డు"లను తెలుసుకున్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నేడు ఇటువంటి పరిస్థితి నెలకొని ఉండడం బాధాకరం. కాబట్టి వెంటనే ఈ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలి.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానలకు మందులను రంగారెడ్డి జిల్లా నుంచి తీసుకురావాలంటే రవాణాలో తీవ్ర జాప్యం జరుగుతుందని కాబట్టి మందులను రంగారెడ్డి జిల్లా నుంచి కాకుండా మేడ్చల్ జిల్లా నుంచి సరఫరా చేసినట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, బస్తీ దవాఖానాలకు వేగంగా మందులను అందజేయవచ్చు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లో, హెల్త్ సెంటర్లలో మౌలిక వసతులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి మౌలిక వసతుల కల్పనకు అవసరమైన చర్యలను చేపట్టాలి.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప, ప్రగతి నగర్ లోని 5వ, 32వ వార్డులను అంగన్ వాడి కేంద్రాలకు నూతన బిల్డింగులను నిర్మించడంతో పాటు నియోజకవర్గంలోని అన్ని సెంటర్లలో అంగన్వాడి టీచర్లు, ఆయాల కొరత తీవ్రంగా ఉన్నందున నూతన నియామకాలు చేపట్టి అంగన్వాడీలలో సిబ్బంది కొరతను తగ్గించాలి.

మధ్యాహ్న భోజనానికి వినియోగించే వంట సామాగ్రి కొరత కూడా తీవ్రంగా ఉన్నందున వంట సామాగ్రిని అందజేసినట్లయితే మధ్యాహ్న భోజన సిబ్బందికి ఉపయోగకరంగా ఉంటుంది.

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలోని మహేశ్వరం, బాచుపల్లి అంగన్వాడి సెంటర్లకు ఎటువంటి ప్రహరీ గోడ లేదు. అదేవిధంగా టాయిలెట్లను కూడా నిర్మించకపోవడంతో విద్యార్థులతోపాటు సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాబట్టి వెంటనే ఈ అంగన్వాడి సెంటర్లలో ప్రహరీ గోడ, బాత్రూం నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలి.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఎస్.హెచ్.జీల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు ప్రగతిపై సమీక్ష

సంగారెడ్డి జనవరి 08 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి : – మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలతో ముందుకెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు నెలకొల్పి వేయి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య పరస్పర ఒప్పందం ఖరారయ్యిందని తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం ప్రజాభవనం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్ తదితరులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కొండ సురేఖ లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియపై ప్రగతిని సమీక్షించారు. ఐదు సంవత్సరాల వ్యవధిలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించిందని, ఈ దిశగా మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని గుర్తు చేశారు. ఈ ఆర్థిక చేయూతను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకుంటూ సమర్థవంతమైన వ్యాపార లావాదేవీలతో ఆర్థిక పరిపుష్టి సాధించేలా అధికారులు తోడ్పాటును అందించాలని సూచించారు.

మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం వారికి అందుబాటులో ఉన్న స్థలాన్ని, ప్రభుత్వ భూములను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం ఇప్పించేలా చొరవ చూపాలన్నారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలోనే వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆసక్తి, అర్హత కలిగిన మహిళా సంఘాలను గుర్తించి, భూసేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం అందించే ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. సోలార్ ప్లాంట్ల ద్వారా ఒక మెగావాటు విద్యుత్ ఉత్పత్తికి



నాలుగు ఎకరాల స్థలం అవసరం అవుతుందని, ఈ లెక్కన ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు వేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని అన్నారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ కింద గిరిజనులకు అందించిన భూములను సైతం అభివృద్ధి చేసుకునేందుకు వెసులుబాటు లభించిందని అన్నారు. గిరిజనులకు అందించిన భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. తద్వారా సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం ఏర్పడుతుందని, గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం కల్పించినట్లవుతుందని అన్నారు.

ప్రధానమంత్రి పీ.ఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉన్నందున, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ దిశగా రైతులను ప్రోత్సహిస్తే తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఉంటుందన్నారు.

అలాగే, ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, ఈ మేరకు మినీ ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటు కోసం స్థల సేకరణపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని అన్నారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా, ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరిగేలా ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూమి లభ్యత ఎక్కువగా ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరీవాహక ప్రాంతంలోని భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ క్రాంతి వల్లూరు, డీఆర్డీఓ జ్యోతి, జిల్లా సాంఘిక సంక్షేమాధికారి అఖిలేష్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు సంగారెడ్డి నుండి పాల్గొన్నారు.